
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 21 , సెప్టెంబర్ 2024 16 పేజీలు



## కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య మాటల వివాదం

16లో...





# ఖల్లాస్ అవుతున్న.. గుట్టలు

జోరుగా మొర్రం అక్రమ దందా

- మాయవుతున్న ప్రకృతి రమణీయత
- అధికారుల అండతో మొరం తవ్వకాలు
- ప్రభుత్వ, ప్రైవేట్ భూముల్లోనే మొరం దందా
- ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే గుట్టలను తవ్వేస్తున్న వైనం
- అభివృద్ధి పనులకే గుట్టలను కొల్లగొడుతున్నామంటూ సాకులు
- అభివృద్ధి పనులకు కాకుండా ప్రైవేట్‌గా అమ్ముకుంటున్న అక్రమార్కులు

2 లో..





# గ్యాస్ సరఫరాలో.. ఇష్టారాజ్యం

2 లో..

నల్లగొండ, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:

వంట గ్యాస్ సిలిండర్ ధరపై అదనపు వసూళ్లు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం గృహావసరాల గ్యాస్ సిలిండర్ ధర బహిరంగ మార్కెట్‌లో అనుగుణంగా మారుతుంది. ఒక్కో నెలలో పెరుగుతూ..మరో నెలలో తగ్గుతూ ఉండటం వల్ల వాస్తవ ధర వినియోగదారులకు స ్పష్టంగా తెలిసే పరిస్థితి ఉండటం లేదు. ఇదే ఎక్కువనుకుంటే..సిలిండరు అసలు ధర కంటే ఇంటికి అందించే సమయంలో అదనంగా వసూలు చేస్తుండటం మరింత భారమవుతుంది. ఈ వసూళ్లు చిల్లరగా కనిపించినా నెలనెలా ఇది రూ.లక్షల్లో సాగుతుంది. నల్లగొండ పట్టణానికి చెందిన ఓ విశ్రాంత ఉద్యోగి ఇటీవల సిలిండరు మీద అదనపు వసూళ్లపై డెలిరవీ బాయ్‌ను నిలదీశాడు. గట్టిగా మాట్లాడితే ఇంటి బయటే సిలిండరు వదిలేశాడు. చేసేది లేక విశ్రాంత ఉద్యోగి పూర్తి మొత్తం ఇవాల్సి వచ్చింది. నల్లగొండ వెంకటేశ్వర కాలనీకి చెందిన ఓ గృహ వినియోగదారుడు పది రోజుల క్రితం గ్యాస్ తెప్పించుకున్నాడు. వాస్తవ సిలిండరు ధర కంటే అదనంగా రూ.30 వసూలు చేశారు. సదరు గృహ వినియోగదారు ఇంటికి, గ్యాస్ గోదాముకు మధ్య దూరం కేవలం రెండు కిలోమీటర్ల లోపే అయినా ఎక్స్‌ట్రా చార్జీలు వసూలు చేస్తున్నారు.




ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టు సమీక్ష సమావేశంలో డిప్యూటి సిఎం బట్టి విక్రమార్క

5లో...

## రెండేళ్లలో ప్రాజెక్ట్ పూర్తి చేస్తాం







# జమిలిపై జగడం

2లో...

పెదవి విరుస్తున్న విపక్షాలు

- రాజకీయ పక్షాల్లో కొనసాగుతున్న చర్చలు
- కేంద్ర క్యాబినెట్ ఆమోదాన్ని స్వాగతిస్తున్న ఎన్డీఏ
- అమలుపై ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్న రాజకీయ పక్షాలు

ప్రభాతవార్త, సూర్యాపేట :

ప్రపంచంలో రెండు రకాల ప్రభుత్వాలు ఉన్నాయి. ఒకటి అధ్యక్ష తరహా ప్రభుత్వము రెండవది పార్లమెంటరీ తరహా ప్రభుత్వము అధిక జనాభా ఉన్న దేశాలలో పార్లమెంటు తరహా ప్రభుత్వాన్ని అమలు చేస్తున్నారు.

# గ్యాస్ సరఫరాలో ఇష్టారాజ్యం

**నల్లగొండ, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:**

**మోదటి పేజి తరువాయి:.** నల్లగొండ జిల్లా కేంద్రంలోని గ్యాస్ ఏజెన్సీకి చైతన్యపురి కాలనీ 5కి.మీల దూరంలోపే ఉంది. ఇక్కడ వంట గ్యాస్ డోర్ డెలివరీ చేసేందుకు సంబంధిత ఎజెన్సీ డోర్ డెలివరీ బాయ్ సిలిండర్ ధర కంటే అదనంగా రూ.30 వసూలు చేశాడు. సదరు గృహిణి ఏమి మాట్లడకుండా ఆ మొత్తం ఇచ్చేశారు. ఇలా కేవలం నల్లగొండ జిల్లాలోనే కాదు..నల్లగొండ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వంట గ్యాస్ సిలిండర్ ధరపై అదనపు వసూళ్ల కొనసాగుతున్నాయి. ప్రస్తుతం గృహావసరాల గ్యాస్ సిలిండరు ధర బహిరంగ మార్కెట్‌కు అనుగుణంగా మారుతుంది. ఒక్కో నెలలలో పెరుగుతూ మరో నెలలో తగ్గుతూ ఉండటం వల్ల వాస్తవ ధర వినియోగదారులకు స్పష్టంగా తెలిసి పరిస్థితి ఉండటం లేదు. ఇదే ఎక్కువనుకుంటే సిలిండరు అసలు ధర కంటే ఇంటికి అందించే సమయంలో అదనంగా వసూలు చేస్తుండటం మరింత భారమవుతుంది. ఈ వసూళ్ల చిల్లరగా కనిపించినా నెలనెలా ఇది లక్షల్లో కొనసాగుతుంది.

అక్రమ వసూళ్ల దందా...

జిల్లాలో గ్యాస్ సిలిండరు సరఫరా అక్రమ వసూళ్ల దందా ఎప్పటి నుంచో సాగుతున్న అధికారులు పట్టించుకున్న దాఖాలాలు కనిపించడం లేదు. ఒకవైపు బిల్లులపై ఉన్న ధరకు అదనంగా చెలి ్లంచవద్దని ఏజెనీ ్స ప్రతినిధులు చెబుతున్నారు. మరోవైపు ఇంటికి తీసుకొచ్చే ఏజెన్నీ సిబ్బంది మాత్రం రూ. 20 నుంచి రూ.50వరకు ప్రాంతాన్ని బట్టి వసూలు చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోనే సిలిండరుపై రూ.20 నుంచి రూ.30వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. చాలా మంది గృహిణులు వాస్తవ మొత్తాన్ని గమనించకుండా అడిగినంతా ఇచ్చేస్తున్నారు. కొంత మంది ప్రశ్నిస్తే దురుసుగా ప్రవర్తించడం, సిలిండరు వెనక్కి తీసుకెళ్లి పోయి తాళం వేసి ఉందని నమోదు చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. మరికొందరు తమకేమి జీతం ఉండదని, తెచి ్చనందుకు చార్జీల రూపంలో వచ్చేదే ఆదాయమని చెప్పడంతో మారు మాట్లాడకుండా ఆ మొత్తాని ఇచ్చేస్తున్నారు. గ్యాస్ ఏజెన్సీలు నిర్ణయించిన ధరే తాము వసూలు చేస్తున్నామని చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రూ.50కి తక్కువ కాకుండా వసూలు చేస్తున్నారు. గ్రామాల్లో మహిళలు చాలా మంది దీపం పథకాన్ని వినియోగిస్తున్నారు. వీరికి ఏజెనీ ్సలు చాలా కిలోమీటర్ల దూరంలో ఉంటున్నాయి. తాము వెళ్లి సిలిండర్లను తెచ్చుకోలేక, ఇంటికి తీసుకొస్తే అదనపు మొత్తం చెల్లించలేక గ్యాస్ వినియోగానికి దూరం అవుతున్నారు. 5కిలోమీటర్లు దాటితేనే గ్యాస్ సిలిండర్లకు అదనంగా వసూలు చేయవద్దని ఏజెనీ ్సలకు చెబుతున్నట్లు పౌరసరఫరా శాఖ అధికారులు పేర్కొంటున్నారు. సిలిండరు డెలివరీ పరిధి 5కి.మీలలోపు ఉంటే ఉచితమేనని, పైసా కూడా అదనంగా చెల్లించాల్సిన అవసరం లేదంటున్నారు. కి.మీలు 5 నుంచి 30కి.మీల వరకు అయితే రూ.10మాత్రమే అదనంగా వసూలు చేస్తారని తెలిపారు. ఏజెన్సీలు, సిబ్బంది వినియోగదారులకు ఇబ్బంది పెట్టకూడదని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని అధికారులు వివరించారు.

ఏజెన్సీలు వాడేసుకుంటున్నాయి....

గోదాం నుంచి వినియోగదారుడి ఇంటి వరకు సిలిండరును చేర్చి, ఖాళీ సిలిండరును మళ్లీ గోదాంలో చేర్చేందుకు గాను ప్రతి ఏజెన్సీకి సదరు కంపెనీల రవాణా చార్జీలు చెల్లిస్తాయి. ఆ మొతా ్తన్ని సిబ ్బందికి ఇచ్చి, ఎమ్మార్పీకే సిలిండర్లను సరఫరా చేయాల్సిన బాధ్యత ఆయా ఏజెన్సీలదే. అయితే కంపెనీలిచ్చిన రవాణా చార్జీలను ఏజెన్సీలు వాడేసుకుంటున్నాయన్నా ఆరోపణలు ఉన్నాయి. ఏజెనీ ్సలు తమకు జీతం ఇవ్వడం లేదని, వినియోగదారుల నుంచే వసూలు చేసుకోవాలంటూన్నారని డెలివరీ బాయ్ ఒకరు తెలిపారు. సొంత వాహనంతో బండ చాకిరి చేస్తూ రూ.20 మాత్రమే గ్యాసు బండకు వసూలు చేస్తున్నట్లు వివరించాడు.

చిల్ల్లరే అయినా..లక్షలోనే...

ఉమ్మడి జిల్లాలో 71 గ్యాస్ ఏజెన్సీలు ఉన్నాయి. సాధారణ సీఎస్ఆర్, దీపం కలిపి మొత్తం 8,94,536 గ్యాస్ కనెక్షన్లు ఉనా ్నయి. ప్రతి ఇంట్లోను గ్యాన్ వినియోగం తప్పని సరైంది. ఇందులో ప్రతి నెలా క్రమం తప ్పకుండా సిలిండరు తీసుకుంటున్న కనెక్షన్ 4లక్షలు వేసుకున్నా..ఒక్కో వినియోగదారుడి నుంచి సగటున రూ.20అదనపు వసూళ్లు అనుకున్నా..మొత్తంగా 80లక్షల రూపాయలను చెల్లిస్తున్నట్లే మనం చిల్లరే కదా అని వదిలివేసిన మొత్తం ఒక నెలలో రూ.80లక్షలు.

చర్యలు తీసుకుంటాం: వెంకటేశ్వర్లు, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి

గ్యాస్ డెలివరీ బాయ్స్ సిలిండర్ సరఫరా సమయంల అదనంగా రూ.30 వసూలు చేస్తున్నారన్న విషయం మా దృష్టికి రాలేదు. లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే విచారించి చర్యలు చేపడుతాం.

# జిల్లాలో ఖల్లాస్ అవుతున్న గుట్టలు

**భువనగిరి ప్రభాతవార్త:**

అక్రమార్కుల తాకిడికి ప్రకృతి సంపద అయిన గుట్టలు కనుమరుగుతున్నాయి. మారుమూల ప్రాంతాల్లోనే కాకుండా ఏకంగా జిల్లా కేంద్రానికి సమీపంలో ఉండే గుట్టలను, కొండలను మొరం తవ్వకాలతో యథేచ్ఛగా తవ్వేస్తూ అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. స్థానిక ప్రజలు ఎవరైన నిలదీస్తే అభివృద్ధి పనుల కోసం అనుమతులు తీసుకొని తవ్వకాలు చేపడుతున్నామంటూ గుట్టలను మింగేస్తున్నారు. ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నా జిల్లాలో పట్టించుకునే దిక్కు లేకుండా పోయింది. జాతీయ రహదారుల పక్కన, నిత్యం వేలాది మంది తిరిగే ప్రాంతాలు, గ్రామాల పక్క నుంచే నిరాటంకంగా గ్రావెల్ తరలిస్తున్నా అధికారులు నిద్ర నటిస్తుండటం విస్తుగొలుపుతోంది. ప్రధానంగా యాదగిరిగుట్ట బొమ్మలరామారం రాజాపేట తుర్కపల్లి భువనగిరి ఆలేరు చౌటుప్పల్ తదితర మండలాల పరిధిలోని గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ స్థలాల్లోని గుట్టలను నిబంధనలో విరుద్ధంగా మొరం పేరుతో తవ్వేశారు. ఈ తవ్వకాలకు జిల్లా స్థాయిలోని అధికారుల ఆశీస్సులతోపాటు స్థానిక రెవెన్యూ సిబ్బంది సహకారం, అండ దండలు ఉన్నాయనే విమర్శలు వస్తున్నాయి. విలువైన ప్రకృతి సంపదను అడ్డగోలుగా అక్రమార్కులు కొల్లగొడుతుండడంతో రాయల్టి రూపంలో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి సైతం గండి కొడుతున్నారు. అడ్డుకోవాల్సిన రెవెన్యూ శాఖలోని కొంతమంది అధికారులే తవ్వకాలకు అండగా నిలవడం ఏమిటని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా పుడమితల్లి గుండెలపై ఆధునిక యంత్రాలతో అక్రమార్కులు చిల్లులు వేస్తున్నారు. స్రపకృతి సంపదను కొల్లగొడుతున్నారు. వందల ఏళ్లనాటి విలువైన చరిత్ర కలిగిన గుట్టలు, మట్టికుప్పలు మాయమవుతున్నాయి. పచ్చటి ప్రకృతి వనరులు అక్రమార్కుల చేతుల్లో కరిగిపోతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండానే ఇంత దారుణానికి ఒడిగడుతున్న సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప చర్యలు తీసుకోవడం లేదు. ఫలితంగా సర్కారుకు రావలసిన ధనం అక్రమార్కుల జేబుల్లోకి వెళుతుంది. నిబంధనలకు విరుద్ధంగా రాత్రి సమయాల్లో, సెలవుదినాల్లో జెసిబిలతో తవ్వుతూ టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్న సంఘటనలు సైతం జిల్లాలో లేకపోలేదు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ, మైనింగ్ అధికారులు ఇటు వైపు కన్నెత్తి చూడడం లేదు.

–నిబంధనలు అతిక్రమించి

--------------------

మట్టి తవ్వకాలు అక్రమంగా జరుపుతున్న వారికి ప్రభుత్వ నిబంధనలు పట్టవా అని ప్రజలు విమర్శిస్తున్నారు. వాస్తవంగా మట్టి తవ్వకాలు చేపట్టాలనుకునే వారు మొదట గనుల శాఖకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. వివరాల సవ్యంగా ఉంటే ఎన్టీసీ(నో అబ్జక్షన్ సర్టిఫికెట్) సంబంధిత తహసిల్దార్‌కు పంపుతారు. అనంతరం గనుల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు కలిసి ఒకేసారి నిర్ణీత మట్టి తవనఆకల ప్రదేశాన్ని సర్వే చేయాలని, సదరు యజమాని తవ్వకాల ప్రణాళిక, పర్యావరణం, సీఎస్ఈ, సీఎఫ్ఎ వంటి అనుమతులు తీసుకోవాలి. ఇవన్నీ ఉంటే మట్టి తవ్వకాలకు అనుమతించగానే ఇండెంట్‌తో పాటు తవ్వే మట్టికి అదనంగా రాయల్టీ రూపంలో నిర్ణీత రుసుం చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఇవేమీ లేకుండానే భువనగిరి, ఆలేరు, బొమ్మలరామారం, తుర్కపల్లి మండల పరిధిలోని కొన్ని గ్రామాలతో పాటు యాదగిరిగుట్ట, మండలం దాతరపల్లి, మల్లాపూర్, మాసాయిపేట, యాదగిరిపల్లి తదితర ప్రాంతాల్లోని తవ్వకాలు యథేచ్ఛగా సాగిపోతున్నయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

–అభివృద్ధి పనుల పేరిట..

--------------------

రహదారుల నిర్మాణాలకు మొరం అవసరం కావడంతో కాంట్రాక్టర్లు యథేచ్ఛగా తవ్వకాలు చేస్తున్నారు. నిబంధనల ప్రకారం కాంట్రాక్టర్లు జిల్లా యంత్రాంగం నుంచి మొరం తవ్వకాలు చేసుకోవడానికి సంబంధిత శాఖల అధికారుల సిఫారసుతో క్వారీల కోసం ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తు ఆధారంగా మండల తహసిల్దార్లు ప్రత్యేక అనుమతులు మంజూరు చేస్తారు. కానీ ఇవన్ని పట్టించుకోకుండానే కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యాంగా ఎక్డక ప్రభుత్వ భూములు, కొండలు, గుట్టలు ఉంటే అక్కడ అక్రమంగా మొరం తవ్వకాలు చేస్తున్నారు. ప్రభుత్వ స్థల్లాలోని గుట్టలను, అసైన్ మెంట్ భూముల్లో ఎలాంటి అనుమతులు లేకుండా మొరం తవ్వకాలు చేస్తూ స్థానికంగా నిర్వహించే వెంచర్లకు తరలిస్తున్నారు. వెంచర్లలో వేసే రోడ్లకు ఈ మొరాన్ని ఉపయోగిస్తూ దర్జాగా దందాకొనసాగిస్తున్నారు.

–ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి..

--------------------------

ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న గ్రానైట్, కంకర క్వారీల కొంతమంది నిర్వహకుల మాదిరిగానే మొరం తవ్వకాలకు గండి కొడుతున్నట్లు తెలుస్తుంది. వాస్తవంగా భూగర్భ గనుల శాఖ అనుంచి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. ఇవి పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని రెవెన్యూ, భూగర్భ జలాలలు, నీటి పారుదల శాఖ, వ్యవసాయ తదితర శాఖల వారు తవ్వకాలకు అనుమతి ఇస్తారు. ఒక్కో క్యూబిక్ మీటర్ మట్టికి రూ.30 రాయల్టీ చెల్లించాలి. అటవీ ప్రాంతంలో చెట్లను నరికివేస్తునే కేసులు పెట్టే అటవీ శాఖ అధికారులు ఆ చెట్లను కూడా నరికి వేసి మొరం గుట్టలను తవ్వేస్తున్నా పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ భూములు అయినా, పట్టా భూములైనా నిబంధనలకు లోబడే అనుమతులు పొందాలి. ప్రస్తుతం జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో మొరం తవ్వకాలకు అనుమతులు లేవు. అయినప్పటికి అక్రమంగా మొరం తవ్వకాలను చేపడుతున్నప్పటికి అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న అక్రమార్కులపై కొరడా జరిపించడంతో పాటు జిల్లాలో మాయమవుతున్న ప్రకృతి రమణీయతను కాపాడేందుకు ఏ మేరకు చొరవ చూపుతారో వేచి చూడాల్సిందే.

# జమిలిపై జగడం

**ప్రభాతవార్త, సూర్యాపేట :**

**మోదటి పేజి తరువాయి:.**ప్రజాస్వామ్య పద్దతిలో ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు నిర్వహిస్తారు. ఓటర్లంతా ప్రజాస్వామ్య పద్దతిలో ఎన్నికల సమయంలో తమ ఓటు హక్కును వినియోగించుకుంటారు. తమకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకులను ఎన్నుకోవడం సర్వసాధరాణం. దేశంలో 1967 తర్వాత దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించటము సాధ్యపడటం లేదు. 1951లో మొదటిసారిగా లోక్‌సభకు ఎన్నికలు జరిగాయి. అప్పటి నుంచి 1967 వరకు దేశవ్యాప్తంగా లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు ఒకేసారి జరిగాయి. కాలక్రమేనా రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఒకేసారి దేశవ్యాప్తంగా ఎన్నికలు నిర్వహించటము సాధ్యపడలేదు. కొన్ని రాష్ట్రాలలో కొన్ని షెడ్యూల్సు, మరికొన్ని రాష్ట్రాలలో మరికొన్ని షెడ్యూల్సు ప్రకారము ఐదు సంవత్సరాలు పదవి కాలము పూర్తికాగానే ఎన్నికలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే 2014లో దేశంలో ఎన్‌డిఏ ప్రభుత్వము అధికారం చేపట్టింది. నరేంద్ర మోడీ వరసగా మూడుసార్లు ప్రధానమంత్రిగా ఎన్నికయ్యారు. గత దశాబ్ద కాలంగా జమిలి ఎన్నికలు నిర్వహించాలని ఆలోచన చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ కమిటీ సిఫారసుల మేరకు కేంద్ర ప్రభుత్వము క్యాబినెట్ ఈనెల 18న ఆమోదముద్ర వేసింది. జమిలి ఎన్నికలకు జై కొట్టింది. దీంతో దేశ వ్యాప్తంగా రాజకీయ పక్షాల్లో చర్చ కొనసాగుతుంది. ఎక్కడ చూసినా ఇదే చర్చ జరుగుతోంది. సాధ్యఅసాధ్యాలపై రాజకీయ పక్షాల నేతలు చర్చించుకుంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా రాజకీయ పక్షాల నాయకులు విమర్శలు ప్రతి విమర్శలు గుప్పిస్తున్నారు. అధికార కాంగ్రెస్, వామపక్షాల సైతం కేంద్ర ప్రభుత్వ ఆమోదాన్ని తప్పుపడుతున్నాయి. సూర్యాపేట, నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లోపలు నియోజకవ ర్గాలలో ఆయా పార్టీల నాయకులు ఆందోళనలు కూడా చేస్తున్నారు. నిరసనలు తెలుపుతున్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక పేరుతో జమిలికి కేంద్ర క్యాబినెట్ సై అంది. మొదటి దశలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించాలని ఆమోదించింది. ఆ తర్వాత 100 రోజుల్లో స్థానిక సంస్థలు ఎన్నికలను నిర్వహించేందుకు కోవిందు కమిటీ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించగా అందుకు కేంద్ర క్యాబినెట్ అంగీకరించింది. ప్రజాస్వామ్య దేశమైన భారతదేశాన్ని ఉజ్వల భరితంగా తీర్చిదిద్దేందుకు మరింత బలోపేతం చేసేందుకు ఈ ఎన్నికలు దోహదపడతాయని బిజెపి నేతలు అంటున్నారు. ఎన్డీఏ నేతలు కేంద్ర ప్రభుత్వ ఆమోదాన్ని స్వాగతిస్తూ స్వీట్లు పంపిణీ చేస్తున్నారు. సంబరాలను నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికలు నిర్వహించాలంటే కేంద్ర ప్రభుత్వానికి సవాల్ అని చెప్పక తప్పదు ఎన్నికల కమిషన్ కూడా కేంద్ర క్యాబినెట్ నిర్ణయాన్ని అమలు చేయాల్సి వస్తుంది. 2029లో జరిగే ఎన్నికలలో జమిలి ఎన్నికల విధానాన్ని అమలు చేయనున్నారు. 1951 ప్రజాప్రాతినిధ్య చట్టానికి సవరణలు చేయడంతో పాటు పలు కీలక రాజ్యాంగ సవరణలకు పార్లమెంటు ఆమోదముద్ర వేయాల్సి ఉంది. ఆరు రాజ్యాంగ సవరణలు చేస్తే తప్ప జెమిలి ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంటుందని రాజకీయ పక్షాలు అభిప్రాయప ుడుతున్నాయి. రాజ్యాంగ సవరణలకు పార్లమెంటు 2/3 వంతు మెజార్టీతో ఆమోదించాలి. ప్రస్తుతము ఎన్డీఏ ప్రభుత్వము ఈ విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంది ఇండియాకు పూర్తి బలం కూడా ఉండాలి. అంతేకాకుండా దేశంలో 29 రాష్ట్రాలు ఉన్నాయి. సగం రాష్ట్రాలను ఒప్పించాల్సి ఉంటుంది అంటే 14 రాష్ట్రాలకు పైగా జమిలీకి మద్దతు తెలపాలి. ప్రస్తుత రాజకీయ పరిణామాలను గమనిస్తే భారతీయ జనతా పార్టీ 13 రాష్ట్రాల్లో మాత్రమే సొంత మెజార్టీతో అధికారంలో ఉంది. ఈ క్రమంలో ఏ మేరకు సహజపడుతుందో వేచిచూడాలి. మరో ఐదు సంవత్సరాలు గడువు ఉన్న నేపథ్యంలో ఈలోపు మరిన్ని రాష్ట్రాల్లో బిజెపి అధికారము చేజిక్కించుకోవాలసి ఉంటుంది. జమిలి ఎన్నికలకు సంబంధించి బిల్లును జరగబోయే శాతాకాల పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశ పెట్టేందుకు ఎన్డీఏ ప్రభుత్వము సన్నద్దమవుతుంది. దీనికి తోడు చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించే బిల్లు ఆమోదించి చట్టం తెచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం అమలు మాత్రం వాయిదా వేసింది. కేంద్ర ప్రభుత్వము మహిళా రిజర్వేషన్ అమలుకై డిలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేసి 2029 నాటికి నివేదికలను సిద్దం చేసే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వము అడుగులు వేస్తున్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. దీంతో లోక్‌సభ స్థానాల సంఖ్య పెరగనుంది. ఏది ఏమైనప్పటికీ కేంద్ర క్యాబినెట్ జమిలి ఎన్నికలపై ప్రకటించిన ఆమోదం రానున్న రోజుల్లో రాజకీయ పరిణామాలు ఏవిధంగా మారనున్నాయో రాజకీయ విశ్లేషకులు, విద్యావంతులు పరిశీలిస్తున్నారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో బిల్లు ప్రవేశపెడితే ఆతర్వాత జరగబోయే రాజకీయ పరిస్థితులను పరిణామాలను అంచనా వేస్తున్నారు. ప్రజాస్వామ్య ప్రభుత్వాలు విజయవంతం కావాలంటే ప్రజాస్వామ్య పద్దతిలోనే సాధ్యపడుతుంది. ఐదు సంవత్సరాలకు ఒకసారి ప్రభుత్వాలను ఎన్నుకుంటారు. పరిపాలన సక్రమంగా లేకపోయినా ప్రజలను పాలకులు నిర్లక్ష్యం చేసిన తిరిగి జరిగే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తారు. వివిధ రాష్ట్రాలలో ప్రతిసారి జరగుతున్న ఎన్నికల్లో వస్తున్న ఫలితాలను చూస్తే అర్ధమవుతుంది. అందుకే ప్రభుత్వాలు ప్రజలు అభిప్రాయానికి అనుగుణంగా పరిపాలన కొనసాగించాలి. ఏమాత్రం ప్రజలను నిర్లక్ష్యం చేసిన ప్రజల చేతుల్లో ఓటమి చెందక తప్పదు.

## ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలి

హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 20:



ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించి తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హాలియా మున్సిపాలిటీ కమీషనర్ రామదుర్గారెడ్డి అన్నారు. స్వచ్ఛత హి సేవ స్వభావ్ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హాలియా జిల్లా పరిషత్ హైస్కూల్‌లో, పురపాలక సంఘ కార్యాలయంలో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈసంద ర్భంగా పరిసరాల పరిశుభ్రత, తడిచెత్త, పొడి చెత్త వేరు చేయు విధానాలపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి, మున్సిపాల్, మెప్మా సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 1 వరకు ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు

హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 20:

వివిధ కారణాలతో చదువు మానేసిన వారి కోసం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడే ఓపెన్ టెన్త్, ఇంటర్ విద్యార్థు లు 100 రూపాయల ఫైన్‌తో అక్టోబర్ 1వ తేదీ వరకు అడ్మిషన్లు పొందాలని హాలియా ఉన్నత పాఠశాల కోఆర్డినేటర్ గుండా కృష్ణమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓపెన్ పదవ తరగతి అడ్మిషన్ల కోసం వారు చదివిన రికార్డ్స్ షీట్, ఆధార్ కార్డ్, కుల ధృవీకరణ పత్రం, ఫొటో, ఇంటర్ అడ్మిషన్ల కోసం పదవ తరగతి పాస్ మెమో, టీసీ, కుల ధృవీకరణ పత్రం, ఆధారకార్డ్, ఫొటోలతో అడ్మిషన్లు పొందాలన్నారు. ఇంటర్ కోర్స్ ఒకే సంవత్సరంలో పూర్తి చేసుకోవచ్చని ఎమ్‌ఈసీ, హెచ్‌ఈసీ, సీఈసీ కోర్సులలో ఇంగ్లీష్, తెలుగు మీడియంలో అవకాశం ఉందని మిగితా వివరాలకు 9010750686 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## ప్రభుత్వ విద్యా రంగాన్ని బలోపేతం కోసం కోసం దివీస్ తోడ్పాటు

చౌటుప్పల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండల వ్యాప్తంగా గ్రామాల అభివృద్ధితో పాటు ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. మండలం లోని ఎస్.లింగోటం గ్రామంలోని జెడ్పీ, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు రూ.2.97 లక్షలతో సమకూర్చిన నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిల్స్, సైండిల్‌లను శుక్రవారం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పన్ ఎ.లక్ష్మమ్మ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు ఎన్.పురుషోత్తంరెడ్డి, కె.ఉమ, ఉపాధ్యాయులు షరీఫ్, దివీస్ అధికారులు బి.గోపి, ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు.

## వినాయకుని లడ్డూ వేలంలో రూ.2.55 లక్షలకు దక్కించుకున్న యాదిరెడ్డి



**బీబీనగర్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త** బీబీనగర్ మండలం పల్లెగూడెం గ్రామంలో నేతాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద 11 రోజులు పూజలు అందుకున్న లడ్డూను శుక్రవారం వేలం వేయగా అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచు పల్లె యాదిరెడ్డి రూ.2.55 లక్షల పాట పాడి కైవసం చేసుకున్నారు. నిర్వాహకులు లడ్డూను యాదిరెడ్డికి అందించి ఘనంగా సత్కరించారు.

## 16 లీటర్ల నాటుసారా, 35 కిలోల బెల్లం స్వాధీనం

- 3 ద్విచక్ర వాహనాలు స్వాధీనం, 3 కేసులు నమోదు





**హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త** హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటుసారా, బెల్లం తరలిస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ జి.నాగార్జునరెడ్డి శుక్రవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మఠంపల్లి మండలం కొత్తతండాకు చెందిన బాణోతు బాలు, ధరావత్ నాగులు తమ టీవీఎస్ ఎక్సెల్, హీరో హోండా ద్వి చక్ర వాహనాలపై ఇద్దరు చెరో 8 లీటర్ల సారా రవాణా చేస్తుండగా మట్టపల్లి వద్ద పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేశామన్నారు. అలాగే చింతలపాలెం మండలానికి చెందిన శేషం రామకృష్ణ తన ద్విచక్ర వాహనం బజాజ్ సిసి 100పై జగ్గయ్యపేట నుండి 35 కిలోల బెల్లం తరలి స్తుండగా పాలకీడు మండలం దొండపాడు వద్ద పట్టుకొని నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. 3 కేసుల్లో దొరికిన 3 వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. దాడుల్లో ఎస్ఐలు జగన్‌మోహన్ రెడ్డి, దివ్య, సిబ్బంది నాగరాజు, రవికుమార్, రుక్మారెడ్డి, ధనుంజయ్, స్వాతిలు పాల్గొన్నారు.

## కారులో ఒక్కసారిగా చెలరేగిన మంటలు..

స్వల్ప గాయాలతో బయటపడిన యాజమాని





**మిర్యాలగూడ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త** మాడ్గులపల్లి మండలం కొత్తగూడెం వద్ద అద్దంకి-నార్కట్‌పల్లి రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో వెళుతున్న కారులో అకస్మాత్తుగామంటలు చెలరేగాయి. చూస్తుండగానే మంటలు కారు మొత్తం వ్యాపించాయి. అకస్మాత్తుగా జరిగిన ప్రమాదంలో కారు నడుపుతున్నయాజమాని ఒక్కసారిగా స్పృహ కోల్పోయారు. మంటలు గమనించిన స్థానికులు కారు అద్దాలు పగలగొట్టి యాజమానిని బయటికి తీశారు.108కు సమాచారం అందించడంతో అక్కడకు చేరుకున్న అంబులెన్స్‌లో నల్లగొండ ఏరియా అసుపత్రికి తరలించారు. స్థానికుల చొరవతోస్వల్ప గాయాలతో బయటపడి ప్రాణాపాయం తప్పింది. ఈ ప్రమాదంలో కారు పూర్తిగా దగ్ధమైంది. గాయపడిన వ్యక్తి మిర్యాలగూడ పట్టణానికి చెందిన పసుపులేటి నాగయ్యగా పేర్కొంటున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పెద్దవూర, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:





రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తుంగతుర్తి గ్రామానికి చెందిన జానపాటి లక్ష్మయ్య(42) వ్యవసాయం, హోటల్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అతను పెద్దవూర నుండి టీఎస్29ఎఫ్5068 నెంబర్ గల మోటార్ సైకిల్‌పై హాలియా వైపు వెళ్తుతుండగా అతను లింగంపల్లి గ్రామ శివారులోకి వెళ్లేసరికి ముందు వెళ్లుతున్న లారీని ఓవర్ టేక్ చేసే క్రమంలో ఎదురుగా వస్తున్న కారును చూసుకోకుండా పూర్తిగా రాంగ్ రూట్లోకి వెళ్లిపోయి అట్టి కారు ఢీకొట్టడం జరిగింది. దీంతో కారులో ఉన్న వారికి అలానే మోటార్ సైకిల్‌పై వెళ్లుతున్న లక్ష్మయ్యకు గాయాలైనవి. లక్ష్మయ్యను చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లో నిమ్స్ ఆసుపత్రికి తరలించగా సాయంత్రం చనిపోయారని తెలిపారు. ఈ విషయంలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వీరబాబు తెలిపారు. మృతుడు లక్ష్మయ్యకి భార్య శైలజ ఇద్దరూ అమ్మాయిలు ఉండగా, ఒక అమ్మాయి పెళ్లి అయినది తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## రోకలిబండతో కొట్టగా వ్యక్తి మృతి

కేతేపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:



చెరుకుపల్లి గ్రామంలో పిట్టల సైదులు, తండ్రి యల్లయ్య, వయస్సు 50 సంవత్సరాలు, కులం ముదిరాజ్, వృత్తి వ్యవసాయం, అను అతన్ని , తన భార్య ప్రమీల, వయస్సు 43 సంవత్సరాలు మరియు కొడుకు నవీన్, వయస్సు 22 సంవత్సరాలు అను ఇద్దరు వ్యవసాయ భూమిని నవీన్ పేరున రిజిస్ట్రేషన్ చేయమని గొడవపడి పిట్టల సైదులుని ప్రమీల మరియు నవీన్ ఇద్దరు కలిసి రోకలిబండతో తల మీద బలంగా కొట్టగా తల పగిలి అక్కడికక్కడే చనిపోయాడు. శుక్రవారం ఉదయం 9 గంటలకు కొండకింది గూడెం శివారులో గల శివాలయం దగ్గర శాలిగౌరారం సిఐ కె. కొండల్‌రెడ్డి, కేతేపల్లి ఎస్ఐ శివతేజ వారి సిబ్బంది పట్టుకొని రిమాండ్‌కి పంపనైనదని శాలిగౌరారం సిఐ కొండల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కేతేపల్లి ఎస్ఐ శివతేజ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో దొంగతనం

- మధ్యాహ్న భోజన సరుకులు మాయం
- 50 కేజీల కందిపప్పు, 30 కేజీల నూనె, 200 కోడిగుడ్లు, 15 కేజీల పెసరపప్పు చోరీ



**హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త** హుజూర్‌నగర్ పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంపులో గల మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థు లకు మధ్యాహ్న భోజనం అందించేందుకు ఉన్న నిత్యావసర సరుకులు గురువారం రాత్రి కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. హుజూర్‌నగర్ ఎస్ఐ జి.ముత్తయ్య శుక్రవారం పాఠశాలకు వెళ్లి విచారణ చేసివివరాలు నమోదు చేసుకున్నారు. పాఠశాల హెచ్‌ఎం సుహాసిని మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించేందుకు పాఠశాలలో నిల్వ ఉంచిన 50కేజీల కందిపప్పు, 30 కేజీల నూనె, 200 కోడిగుడ్లు, 15 కేజీల పెసరపప్పు, 5 కేజీల ఉల్లిగడ్డలు, 50 కేజీల ఉప్పు, కేజీ జీలకర, 20 కేజీల చింతపండు దొంగతనం జరిగినట్లు తెలిపారు. దొంగతనం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు పాఠశాల ముందు భాగంలో ఉన్న దేశ నాయకులైన సర్వేపల్లి రాధాకృష్ణ, గాంధీ, సరస్వతి అమ్మవారి విగ్రహాలను సైతం పాక్షికంగా ధ్వంసం చేసి వెళ్లారని తెలిపారు. ఈ విషయంలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ముత్తయ్య తెలిపారు.

## వినాయక మండపాల వద్ద కొనసాగుతున్న ప్రత్యేక పూజలు

**బీబీనగర్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త** బీబీనగర్ మండలం కొండమడుగు మెట్టు వద్ద గజనన యూత్ అసోసియేషన్ వినాయకుని మండపానికి నిమజ్జన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మేడ్చల్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు వంశీ ముదిరాజ్, కడెం కిరణ్‌కుమార్, అన్నదాత అంజి, యూత్ సభ్యులు నవీన్‌కుమార్, వీరబాబు, నాయకులు బాల నర్సింహా, సతీష్, గణేష్, తారక్ యూత్ సభ్యులు తదితరులున్నారు.

# చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

కోదాడ ప్రభాతవార్త:

చిరుధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని సీడీపీవో పారిజాతం అన్నారు. శుక్రవారం అనంతగిరి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పోషణ అభియాన్ మహోత్సవం నిర్వహించారు. అంగన్వాడీ టీచర్లు వివిధ రకాల పోషకాహార వంటలు తయారు చేసి స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రదర్శించారు. కార్యక్రమంలో భాగంగా పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నాప్రాసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పౌష్టికాహార లోపం లేని పిల్లలను తయారు చేయటమే లక్ష్యంగా అంగన్వాడీ కార్యకర్తలు పని చేస్తున్నారని వారికి గర్భవతులు, బాలింతలు సహకరించాలని అన్నారు. ప్రతి ఒక్కరు అంగన్వాడీ ద్వారా ఇచ్చే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గర్భవతులు, బాలింతలు విధిగా పౌష్టికాహారాన్ని తీసుకునే విషయంలో పలు జాగ్రత్తలు పాటించాలని ఆమె సూచించారు. పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే ఎలాంటి రోగాలు దరిచేరవవని చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. పిల్లల ఎదుగుదల, శారీరక, మానసిక వికాసం కోసం అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. లబ్ధిదారులు, తల్లులకు పోషణ విలువలు, అదనపు ఆహార విశిష్టత, తల్లి పాల ఆవశ్యకత, రక్తహీనత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పౌష్టికాహార లోపంతో బాధపడే చిన్నారులను గుర్తించి తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా సరైన పోషణ, పౌష్టికాహారం, తాగునీరు పరిశుభ్రతపై అంగన్వాడీ టీచరులన అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ సుష్మా, ఏపీఎం లక్ష్మి, సూపర్వైజర్ మంగ, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ ఫరీద్, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

కోదాడ ప్రభాతవార్త:



విద్యార్థులు చిన్ననాటి నుండే సామాజిక సేవా దృక్పథాన్ని అలవర్చుకొని భవితరాలకు ఆదర్శంగా నిలవాలని కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల అన్నారు. శుక్రవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో వరద బాధితుల సహాయార్థం విద్యార్థులు సేకరించిన రూ.20వేల విరాళాలతో పట్టణంలోని 13వ వార్డు చెరువు కట్ట కింద గల లోతట్టు ప్రాంత వరద బాధిత పేదలకు బియ్యంతో పాటు 14 రకాల నిత్యవసరాల సరుకులను పంపిణీ చేసి మాట్లాడారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే సామాజిక సేవా దృక్పథం, మానవతా విలువలు పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. విద్యార్థులు బాల్యం నుంచి సహాయ గుణాన్ని పెంచు కోవా లన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రమాదేవి, డివిజన్ విద్యాధి కారి సలీం షరీఫ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, స్థానిక కౌన్సిలర్ లంకెల రమ నిరంజన్ రెడ్డి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మార్కండేయ, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, లింగయ్య, ఖాజా, బడుగుల సైదులు, రామకృష్ణ, జానకి రామ్, ముక్తార్ పాండురంగ చారి, వేణు కుమార్, చిన్నప్ప, మీనాక్షి, పద్మావతి, కరుణ, రాణి, విజయ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నాయకుల సంతాపం

నడిగూడెం,సెప్టెంబర్20, ప్రభాతవార్త ::

మండలంలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకుడు బీ.గురవయ్య మృతిచెందడం పట్ల ఆ పార్టీ నాయకులు శుక్రవారం సంతాపం ప్రకటించారు. ఆయన మృతి ఉద్యమానికి తీరని లోటన్నారు. రాష్ట్ర ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతబాబు మాదిగ, జిల్లా అధ్యక్షుడు రవికుమార్, రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం, తదితరులు ఆయన పార్థివదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించాలని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు జానయ్య, స్వామి, వీరబాబు, నాగేశ్వరరావు, సుధీర్, ఈదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వరుసగా రెండో సారి లడ్డూను దక్కించుకున్న నరేష్

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ముగింపు సందర్భంగా నిర్వాహకుల ఆధ్వర్యంలో లడ్డూ వేలంపాటను నిర్వహించారు.కాగా వరుసగా రెండోసారి వేలంపాటలో లడ్డూను కేవసం చేసుకున్నారు పట్టణ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు నడింపల్లి నరేష్ వేణుశ్రీ దంపతులు.వేలంపాటలో పాల్గొని రూ.85,116/- లకు పాడుకున్నారు.ఈ సందర్భంగా ఉత్సవ నిర్వమణ కమిటి సభ్యులు వారికి అభినందనలు తెలిపి మేళతాళాలతో లడ్డూను ఇంటివరకు పంపించారు.తనకు వరుసగా రెండోసారి లడ్డూను దక్కించుకునే అవకాశం లభిచడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు నరేష్ దంపతులు.

# బోధనకు అధ్యాపకులు దరఖాస్తు చేసుకోవాలి

మునగాల ప్రభాతవార్త:

ఆదర్శ పాఠశాలలో బోధనకు అధ్యాపకులు దరఖాస్తు చేసుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ బూర సైదయ్య గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల బదిలీలో బోధన సిబ్బంది ఖళీ పోస్టులు ఉన్నట్లు చెప్పారు. 6 నుంచి 8వ తరగతి వరకు బోధించేందుకు ఎంఎస్సీ బీఈడీ ఇంటర్మీడియట్ కామర్స్ ఎంకంబీడీ అర్హత కలిగి ఉండాలన్నారు. ఈనెల 23వ తేదీ వరకు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.

# పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు సన్మానం

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



ఇటీవలి రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులు ఎంతో కాలంగా వేచి చూస్తున్న పదోన్నతులను కల్పించారు.పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు ఇతర పాఠశాలలకు బదిలీ అయి వెళ్ళారు.తమ పాఠశాలలో పని చేస్తూ పదోన్నతిపై ఇతర పాఠశాలకు బదిలీ అయి వెళ్ళిన ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, యుగేందర్ రెడ్డిలను మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల మండల పరిషత్ ప్రాదమిక పాఠశాలలో ఉపాధ్యాయులు శుక్రవారం ఘనంగా సన్మానించారు.తమ వృత్తిలో పదోన్నతి పొందడం ఎంతో సంతోషకరమైన విషయమని, కానీ తమ పాఠశాలను వీడి వెళ్ళినందుకు కొంత బాధగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వినత అన్నారు.తమ సర్వీసులో మరింతగా ఉన్నతిని సాధించాలని వారు కోరారు.కార్యక్రమంలో బి.వెల్లెంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎంచార్జ్ హెచ్ఎం నరేష్, కొత్తగూడెం హెచ్ఎం శ్రీను, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అంజయ్య, అంగన్‌వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఆరోగ్య మిత్రల వేతనాలు పెంచాలి

నడిగూడెం,సెప్టెంబర్20, ప్రభాతవార్త ::

ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో పనిచేస్తున్న ఆరోగ్య మిత్రలకు వెంటనే వేతనాలు పెంచి ఇవ్వాలని సీఐటీయూ మండల కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. జీవో నెంబర్ 60 ప్రకారం 22750 నెలకు వేతనం ఇవ్వాలన్నారు. నెలవారీగా చెల్లించాలని కోరారు. ఆరోగ్య మిత్ర వేతనాలను ట్రస్టేల ద్వారా ఇవ్వాలని రాబోయే పీఆర్సీ ప్రకారం రూ.30వేలు ఇవ్వాలని అన్నారు. టీఏడీఏలు ప్రకటించాలని అన్నారు. పలు కారణాలతో మృతిచెందిన వారి కుటుంబాలకు రూ.50లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని అన్నారు. ఉద్యోగులందరికి హెల్త్‌కార్డులు ఇవ్వాలన్నారు. వైద్యసేవలు అందుబాటులో ఉండి అందిస్తున్నందున వేతనాలను పెంచి వారికి ఆదుకోవాలన్నారు.

# పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలి

నడిగూడెం,సెప్టెంబర్20, ప్రభాతవార్త ::

తహసిల్దార్ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ధరణి ఆపరేటర్‌లకు బకాయిపడ్డ వేతనాలను వెంటనే చెల్లించాలని మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్‌కోరారు. 8 మాసాలుగా వేతనాలు చెల్లించకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ధరణి ఆపరేటర్‌లకు నెలవారీగా వేతనాలు చెల్లించక పోవడంతో రవాణా ఖర్చులు, కుటుంబపోషణ భారంగా మారిందన్నారు. మహిళ ధరణి ఆపరేటర్‌లకు వేతనాలతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని అన్నారు. లేనిపక్షంలో ఆందోళన చేపడతామని అన్నారు.

# నష్టపరిహారం చెల్లించాలి

నడిగూడెం,సెప్టెంబర్20, ప్రభాతవార్త ::

వర్షాలకు, వరదలకు వరిపైర్లు దెబ్బతిని రైతులు నష్టపోయినందున పరిహారం చెల్లించాలని రైతు సంఘం జిల్లా నాయకులు వీరాంజనేయులు కోరారు. నెల రోజులు కావస్తున్నా నష్టపరిహారం మంజూరు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. నష్టపరిహారానికై రైతులు ఎదురుచూస్తున్నారని అన్నారు. ఆదిలోనే వర్షాలు, వరదలు రావడంతో వేలాది ఎకరాలు నీట మునిగాయని అన్నారు. జరిగిన నష్టాన్ని అధికారులు ప్రభుత్వానికి నివేదించినందున వెంటనే పరిహారం మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు.

# ఆక్రమణకు గురైన దేవాలయాల భూములు కాపాడాలి

మునగాల ప్రభాతవార్త:



అక్రమన గురైన దేవాలయ భూములు కాపాడాలని దేవాదాయ శాఖ అదనపు కమీషనర్‌కు వినతి పత్రాన్ని సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మునగాల మండల పరిధిలో అన్యాక్రాంతమైన దేవాలయాల భూములను స్వాధీన పరుచుకొని, బహిరంగ వేలం ప్రక్రియ ద్వారా కౌలు ఏర్పాటు చేసి, ఆలయాల అభివృద్ధికి కృషి చేయాలని, పురాతన దేవాలయాలకు పూర్వం వైభవం తెచ్చేందుకు, దేవదాయ శాఖ అధికారులు కృషి చేయాలని, కోరినట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో అదనపు కమీషనర్ ఎండి.కృష్ణవేణిని కలిసి వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేసినట్లు సత్యనారాయణ తెలిపారు. వెంటనే స్పందించిన ఆమె త్వరలో చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గంగూరి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి నల్లగొండ, నాగర్‌కర్నూల్ జిల్లాలను సస్యశ్యామలం చేస్తాం

...రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది
..పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికై స్పెషల్ డ్రైవ్
..ఎస్ఎల్‌బిసి సొరంగమార్గాన్ని పరిశీలించిన మంత్రులు
...పెండింగ్ ప్రాజెక్టుల సమీక్ష సమావేశంలో పాల్గొన్న డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క,మంత్రులు





**చింతపల్లి ,20సెప్టెంబర్,ప్రభాతవార్త:** పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికై రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,ఉత్తమ్ కుమార్‌రెడ్డి,ఎంపి ,ఎమ్మెల్యేలతో కలిసి ఎస్ఎల్‌బిసి శ్రీశైలం సొరంగ మార్గాన్ని సందర్శించారు. పెండింగ్ ప్రాజెక్టుల పురోగతి, త్వరితగతిన పూర్తి చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఇరిగేషన్,విద్యుత్ శాఖ అధికారులతో ఎస్ఎల్‌బిసి టన్నెల్ మన్నెవారిపల్లి వద్ద సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో డిప్యూటి సిఎం మాట్లాడారు.రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ,ప్రభుత్వం చేస్తున్న పనులను నాయకులు కార్యకర్తలు గడపగడపకు తీసుకెళ్లాలని కోరారు. గత పాలకులు గడిచిన 10 సంవత్సరాలలో సొరంగమార్గాన్ని గాలికి వదిలేశారని,వెయ్యి కోట్లకు పూర్తి కావల్సిన ప్రాజెక్టు గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా 4 వేల కోట్లకు పెరిగి రాష్ట్ర ఖజానాపై పెను భారం పడిందన్నారు.రాబోయే 2 సంవత్సరాలలో ప్రాజెక్టును పూర్తి చేస్తామని ,ఉమ్మడి నల్లగొండ, నాగర్‌కర్నూల్ జిల్లాలను సస్యశ్యామలం చేస్తామని తెలిపారు. నాడు పీపుల్స్‌మార్చ్ పాదయాత్రలో ప్రకటించిన విధంగానే ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు నిర్ణయం తీసుకుంటుందని ,ఇప్పుడు అమలు చేస్తున్నామని తెలిపారు.గత ప్రభుత్వం లక్షల కోట్లు దోపిడి చేసిందని దానిఫలితంగా అప్పులు పేరుకుపోయాయన్నారు. రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎస్ఎల్‌బిసి టన్నెల్ అంచనాల ప్రకారం 4400 కోట్లు పెంచి మంజూరు చేస్తామని,ఇకపై డిండి ప్రాజెక్టు పనులు ప్రతి వారం సమీక్షించాలని ఇరిగేషన్ సెక్రటరీని ఆదేశించారు.ఆర్అండ్‌బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఎస్ఎల్‌బిసి హైలెవెల్ కెనాల్‌కు సంబంధించి మరమ్మత్తులు పూర్తి చేసి 4వ పంపును మూడురోజుల్లో పూర్తి చేసిన సాగు నీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు.డెడ్ స్టోరేజిలోకి వెళ్లినప్పటికీ ఎస్ఎల్‌బిసిద్వారా 4 లక్షల ఎకరాలకు నీరు అందించవచ్చని తెలిపారు.శాసన మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా సాగునీరు ఓవర్ ఫ్లో అవుతున్నందున గొట్టిముక్కల,సింగరాజుపల్లి,రిజర్వాయర్‌లను నింపుకోవచ్చని, పిల్లాయిపల్లి,బునియాది,ధర్మారెడ్డి కాల్వలకు వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరారు.ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ ప్రాజెక్టులో ఇండ్లు కోల్పోయినవారికి నష్టపరిహారం ఇవ్వాలన్నారు. రిజర్వాయర్‌కు సంబంధించిన పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ,నక్కలగండి కింద ప్రత్యామ్నాయ రోడ్డును ఏర్పాటు చేయాలని కోరారు. అంతకుమందు చీఫ్ ఇంజనీర్ అజయ్‌కుమార్ నల్లగొండ జిల్లాలోని ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎంపి రఘువీర్‌రెడ్డి,నకిరేకల్,అచ్చంపేట ,నాగార్జున సాగర్ మిర్యాలగూడ,భువనగిరి శాసన సభ్యులు,రాష్ట్ర ఆర్థిక శాఖ,ఇరిగేషన్ ,తదితర శాఖల అధికారులు,కలెక్టర్‌లు,ఎస్పీ శరత్ చంద్రపవార్,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్లలో ప్రాజెక్ట్ పూర్తి చేస్తాం

...ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టు సమీక్ష సమాశంలో
డిప్యూటి సిఎం బట్టి విక్రమార్క



**చందంపేట,20సెప్టెంబర్,ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడిఉందని, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం ఒక విధాన నిర్ణయం తీసుకుందని డిప్యూటి సిఎం మల్లు బట్టి విక్రమార్క అన్నారు.3 లక్షల ఎకరాలకు సాగునీరు, 516 గ్రామాలకు త్రాగు నీరు అందించేందుకు చేపట్టిన ఎస్ఎల్‌బిసి టన్నెల్ పనులను ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క శుక్రవారం మంత్రులు నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి,కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలతో కలిసి పరిశీలించారు.అనంతరం సొరంగం పనులు,నక్కలగండి,డిండి తదితర ప్రాజెక్టులు,కాలువల పనులపై సాగునీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.రెండేళ్లలో ఎస్ఎల్‌బిసి టన్నెల్ పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిందని,ఇందుకు అవసరమైన నిధులు కేటాయిస్తామని అన్నారు.రాబోయే రెండేళ్లలో ప్రాజెక్టు పూర్తి చేసి ఉమ్మడి నల్లగొండ జిల్లా ,నాగర్‌కర్నూల్ జిల్లాలను సస్యశ్యామలం చేస్తామని బట్టి విక్రమార్క వెల్లడించారు.గత పాలకులు శ్రీశైలం సొరంగ మార్గాన్ని గాలికి వదిలేశారని ,వారి నిర్లక్ష్యం మూలంగా రాష్ట్ర ఖజానాపై పెను భారం పడిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రాజెక్టును పూర్తి చేస్తామని నాడు పీపుల్స్‌మార్చ్ పాదయాత్రలో ప్రకటించా మని గుర్తు చేశారు.ప్రజలందరి ఆశీస్సులతో రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిందని అన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రాధ్యాన్యత క్రమంలో నిధులు కేటాయించడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని,ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు,చేస్తున్న అభివృద్ధి పనులను నాయకులు, కార్యకర్తలు గడపగడపకు తీసుకెళ్లాలని అన్నారు.సబ్ స్టేషన్‌లు ,ఇతర విద్యుత్ అవసరాలకు సంబంధించి ఎమ్మెల్యేలు ఇచ్చే ప్రతిపాదనలు పరిశీలించి విద్యుత్ అధికారులు వెంటనే అనుమతులు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్,వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఈవో మోహన్‌బాబు

*జనగామ టౌన్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :*



జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషాను మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి ఈవో ఎస్.మోహన్‌బాబు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసారు. జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోగల పాలకుర్తి శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి ఇన్‌చార్జి ఈవోగా బాధ్యతలు తీసుకున్నారు. ఈసందర్భంగా ఈవో మోహన్‌బాబు ఆలయ అర్చకులు డీవీఆర్ శర్మతో కలిసి కలెక్టర్ రిజ్వాన్‌భాషాను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందచేశారు.

## బాలికలు ధైర్యంగా ఉండాలి

*బచ్చన్నపేట, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :*

కౌమార బాలికలు ధైర్యంగా ఉండాలని ఏసీడీపీవో సత్యవతి తెలిపారు. శుక్రవారం పోషణమాసం సందర్భంగా బచ్చన్నపేట ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏసీడీపీవో సత్యవతి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కౌమారబాలికలు తీసుకోవాల్సిన పోషకాహారం, జాగ్రత్తలు, పర్సనల్ హైజన్ గురించి వివరించారు. బాలికలు పౌష్టికాహారం కోసం సమతుల ఆహారం తీసుకోవాలని తెలియచేశారు. అదేవిధంగా ప్రొటెక్షన్ కోసం హెల్ప్‌లైన్స్ 1098, 181 ల గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భారతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మనోహర, అంగన్‌వాడీ టీచర్స్ కవిత, వనజ, జ్యోతి, లక్ష్మీ, భాగ్య, బాలికలు పాల్గొన్నారు.

## 11క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా తరలిస్తున్న సుమారు 11క్వింటాళ్ల రేషన్ బియ్యంను పట్టుకున్నట్లు ఎస్ఐ డి.నరేష్‌యాదవ్ తెలిపారు. రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపురంలో పోలీసులు శుక్రవారం పెట్రోలింగ్ చేస్తుండగా టీఎస్ ఇహెచ్ 6775నంబరుగల టాటా ఏసీ వాహనంలో యాదాద్రి జిల్లా రాజపేట మండలంలోని పుట్టగూడెంకు చెందిన మాలోతు వెంకటేశ్, భూక్య రమేష్ ఖిలాషాపురంలో కొనుగోలు చేసి నిల్వ చేసిన బియ్యంను కత్తి రమా ఇంటివద్ద 11క్వింటాళ్ల రేషన్ బియ్యంను టాటాఏసీ వాహనంలో లోడ్ చేస్తుండగా పోలీసులు గుర్తించారు. ఈమేరకు వారిని విచారించగా అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు తెలిపారు.దీంతో బియ్యంతో ఉన్న టాటాఏసీ వాహనం పోలీస్‌స్టేషన్‌కు తరలించి వారిపై కేసునమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. బియనయం విలువ రూ.28వేల పై చిలుకు ఉంటుందన్నారు. నిషేధిత గుట్కాలు, గంజాయిలాంటి మాదకద్రవ్యాలు, రేషన్‌బియ్యం తరలించడం నేరమని ఆయన హెచ్చరించారు.

## రేషన్‌బియ్యం అక్రమంగా అమ్మితే చర్యలు తప్పవు

*పాలకుర్తి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :*

రేషన్‌బియ్యం అక్రమంగా అమ్మితే చర్యలు తప్పవని తహసీల్దార్ శ్రీనివాస్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని రేషన్‌డీలర్లతో కలిసి అత్యవసర సమావేశంను డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాల్‌రెడ్డి, ఆర్ఐ రాకేష్ లతో కలిసి తహసీల్దార్ శ్రీనివాస్ నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రేషన్‌షాపులో ముందు రేషన్‌షాపు బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతీ రేషన్‌షాపులో తప్పనిసరిగాస్టాక్‌బోర్డు ధరల పట్టిక షాపు బోర్డులను డీలర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నిరుపేదలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం కార్డుదారులు అమ్మినా కొనుగోలు చేసినా చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. ఎవరైనా రేషన్ బియ్యం కొనుగోలు చేసినట్లు తన దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం రేషన్‌డీలర్లు తహీసల్దార్ శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రేషన్‌డీలర్ల సంక్షేమసంఘం వర్కింగ్‌ప్రెసిడెంట్ కమ్మగాని రమేష్‌గౌడ్, మండల అధ్యక్షుడు చత్రు, వెంకటేశ్వర్లు, నారాయణ, మధుసూదన్, పార్వతి సోమేశ్వర్ కుమార్, ఆంజనేయులు, డీలర్లు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించాలి

*బచ్చన్నపేట, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :*

పంచాయతీ ఎన్నికల ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించాలని, తప్పుల తడక లేకుండా సరిచేయాలని జిల్లా పంచాయతీ అధికారి స్వరూపరాణి అన్నారు. శుక్రవారం మండలంలోని కొడ్వటూరు సిద్దేశ్వర స్వామి దేవస్థానంలోని సిద్దేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం మండలకేంద్రంలోని జీపీ ఆవరణలో ఎంపీడీవో మల్లికార్జున్ అధ్యక్షతన పలు గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఓటరు జాబితాపై స్వచ్ఛత కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024 జీపీ వార్డు ఓటరు జాబితా ప్రచురణపై పార్టీల నాయకులకు ముందస్తుగా తెలుపడం జరిగిందని, పంచాయతీ పరిధిలోని వార్డు వారీగా ఒకే కుటంబంలో ఆ కుటుంబ సభ్యులు అందరూ జాబితాలో ఉండేలా సవరణ చేయాలని, వార్డులోని వారందరూ ఒకేబూతులో ఓటువేసే విధంగా జాబితారూపొందించాలని సూచించారు. జిల్లా అధికారులు రూపొందించిన ముసాయిదా ఓటరు జాబితా తప్పుల తడకగా ఉందని పలుపార్టీల నాయకులు సమావేశంలో తెలిపిన మేరకు ఈనెల 21వరకు జాబితాపై అభ్యంతరాలను స్వీకరించి ఈనెల 28న తుది జాబితా ప్రచురించనున్నట్లు తెలిపారు. గతంలో ఓటరు జాబితాలో ఉన్న తప్పులను సవరించేందుకు పోలింగ్ బూత్‌ల వారీగా బీఎల్‌ఓలు సర్వే చేపట్టినప్పటికీ ఎలాంటి మార్పు కనిపించడం లేదని, జాబితాలో కొందరి ఓటర్ల పేర్లు తండ్రి, భర్తపేర్లు తప్పుగా నమోదయ్యాయని, ఒక్కొక్కరికి రెండేసి ఓట్లతోపాటు మృతిచెందిన వారి వివరాలు జాబితానుంచి తొలగించలేదని, అలాంటి పొరపాట్లు రాకుండా జాబితా సరిచేయాలని సూచించారు. కార్యక్రమంలో పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది

...మృతుని కుటుంబానికి లక్ష ఆర్థిక సహాయం

..బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్

ఫోటో:4

**చండూరు,20సెప్టెంబర్,ప్రభాతవార్త:** కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా పార్టీ అండగా ఉంటుందని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. మండల పరిధిలోని పుల్లంల గ్రామానికి చెందిన బిఎస్పీ కార్యకర్త పోలె రామశంకర్ కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో చనిపోయిన సందర్భంగా మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ నేరేళ్ల ప్రభుదాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంస్మరణ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.పార్టీలో ఎంతో చురుకుగా పని చేసి చిన్న వయసులోనే పేరు ప్రఖ్యాతులు సాధించిన ఘనత రమాశంకర్‌కు దక్కుతుందని అన్నారు. ఆయన కుటుంబానికి బిఎస్పీ అండదండగా ఉంటుందని తెలిపారు. ఆయన కుటుంబానికి లక్ష రూపాయల చెక్కును బహుజన కుటుంబ సభ్యులచేత అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేంద్ర,రాష్ట్ర కార్యదర్శి ఐతరాజు అంబేద్కర్, నల్లగొండ జిల్ల అధ్యక్షులు ఏకుల రాజారావు, ఇన్చార్జ్ పంబాల అనిల్, ప్రధాన కార్యదర్శి ఎస్‌కె



పాషా,మహిళా కన్వీనర్‌లు లలితాబాయి,గీతా గణేష్,బిఎస్పీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ గ్యారా మల్లేశం,మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు తగరం సుభాష్ చంద్రబోస్,ఇన్చార్జ్ ఏర్పుల అర్జున్,ప్రధాన కార్యదర్శి బుశిపాక మాణిక్యం,కార్యదర్శి అన్నెపాక శంకర్,సీనియర్ నాయకులు పూదరి నరసింహ, కురుపాటి సామ్రాట్ కిరణ్;బొట్ట శివ,ఎర్రోళ్ల వెంకటయ్య, వంశి,రాష్ట్ర ,జిల్లా,అసెంబ్లీ ,మండల నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి

..ధనుంజయ గౌడ్

**చండూరు,20సెప్టెంబర్,ప్రభాతవార్త:** మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయ గౌడ్ అన్నారు.శుక్రవారం చండూరు మున్సిపల్ కర్యాలయం ముందు కార్మికులతో కలిసి తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లా యిస్ యూనియర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్‌కు మెమొరాండం ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని,పెండింగ్ వేతనాలు,ఈఎస్ఐ రావడంలేదని ఆవేధన వ్యక్తం చేశారు.ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలన్నారు.వారి ఈఎస్ఐ,పిఎఫ్ వారి ఖాతాలో జమ అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు.మున్సిపల్ కార్మికులందరికీ డబల్ బెడ్రూం ఇండ్లు,ఇండ్ల స్థలాలు,ఇన్సూరెన్స్ తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.వారి సమస్యలు పరిష్కరించనిఎడల దశలవారిగా కార్మికుల ఆధ్వర్యంలో ఆంధోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు మోగుదాల వెంకటేశం, సిఐటియు సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య,యూనియన్ చండూరు మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి కత్తుల సైదులు,ఉపాధ్యక్షులు నల్లగంటి లింగస్వామి,బిపంగి నగేష్,పెద్ద వెంకన్న, ఇరిగి యాదయ్య, దనయ్య ,సుదాకర్, శ్రీరాములు,చిన్న వెంకన్న,దుర్గయ్య,చిన్న రాజు, అలివేలు, చంద్రమ్మ, కలమ్మ,బక్కమ్మ,ముత్తమ్మ, రవమ్మ,అన్నెపర్తి ఎల్లమ్మ,రేణుక ,రజిత,తదితరులు పాల్గొన్నారు.

## బోడంగిపర్తి పాఠశాలలో పోషణ్ మాసోత్సవం

..ఐసిడిఎస్ సిడిపివో లావ్యణ్యకుమారి



**చండూరు రూరల్,20సెప్టెంబర్,ప్రభాతవార్త:** చండూరు మండలంలోగల బోడంగిపర్తి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోషణ్ మాసోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఐసిడిఎస్ సిడిపివో లావ్యణ్యకుమారి ముఖ్య అతిథిగా హాజరై కిషోరబాలికలు రక్తహీనత నివారించుకునే విదంగా ఆకు కూరలు,పండ్లు,పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఇచ్చే పోషకాహారాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.తీసుకునే ఆహారంలో చిరు ధాన్యాలు,పప్పు ధాన్యాలు,ఆకు కూరలు,పండ్లు ,పిండి పదార్థాలు తీసుకుంటే ఐరన్ లోపం నివారించవచ్చన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు రక్తహీనత టెస్ట్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపివో వెంకటమ్మ,సైపర్వైజర్ ఎం.సుజాత,జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాద్యాయులు సుధాకర్‌రెడ్డి, ఏఎన్ఎం శ్రీలత,ఆశ రోజా,ఏడబ్ల్యూటి ఎస్‌కె షబానా, వి.వనజాత,బాలల పరిరక్షణ సమితి కమిటి మెంబర్ రాముల,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన సన్‌షైన్ విద్యార్థిని

*చండూరు ,20సెప్టెంబర్,ప్రభాతవార్త:*



జిల్లా స్థాయిలో నిర్వహించిన అడోలసెన్స్ ఎడ్యుకేషన్ పోస్టర్ మేళా పోటీలో స్థానిక సన్‌షైన్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న కడారి శర్వణ్య పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించింది.ఆ విద్యార్థినికి జిల్లా జడ్జి రామచంద్రయ్య, మెమొంటో, ప్రశంసా పత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుకు నడుస్తున్నందుకుగాను పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న, సంబందిత ఉపాద్యాయుడు రవి ప్రత్యేక శుభాభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ వెంకన్న మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ప్రతిభ కనపరచడం ద్వారా భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాన్ని పొందవచ్చన్నారు.

## ఏబివిపి చింతపల్లి నూతన నగర ఎన్నిక

*చింతపల్లి,20సెప్టెంబర్,ప్రభాతవార్త:*



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చింతపల్లి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నూతన నగర కమిటీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యలమల గోపిచంద్ మాట్లాడుతూ ఎబివిపి 1949 జులై 9న ఢిల్లీ యూనివర్సిటీలో ఒక ప్రొఫెసర్ నలుగురు విద్యార్థులతో ప్రారంభమైన ఆర్గనైజేషన్ నేడు 50లక్షల సభ్యత్వంతో ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా నిలిచిందంటూ విద్యార్థుల్లో దేశభక్తిని నింపుతూ ,దేశం గురించి ఆలోచించేవిదంగా తయారు చేసే ఆర్గనైజేషన్ ఏబివిపి అని ,ఏబివీపీ చింతపల్లి నూతన కమిటి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పలు కళాశాలలు,పాఠశాలల్లో సభ్యత్వం నిర్వహించారు.ఈ సందర్భంగా చింతపలిల్ల నూతన నగర కమిటి కార్యదర్శిగా సన్నాయిల మహేష్, జాయింట్ సెక్రటరీగా కొత్తకొండ అశ్రేష,చింతకుంట్ల శిరీష, అంకురి అఖిల, జరుపుల విజయ్,గణదేకోట శివ, వైస్ ప్రెసిడెంట్‌గా పి.మాధవి, ఎన్ రమాదేవి, టి.ఉమా మహేష్, ఎస్.మహేష్,నగర గర్ల్స్ ఇంచార్జ్ జి.నందిని, సోషల్ మీడియా ఇంచార్జ్ ఎస్‌కె నజీన్ ,అలాగే చింతపల్లి జూనియర్ కళాశాల నూతన కమిటీ అధ్యక్షుడిగా ఎస్‌కె ఇజాస్,కళాశాల కార్యదర్శిగా వి.అనూష, జాయింట్ సెక్రటరీగా జి.పూజిత, ఎం.అక్షయ, వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్.కళ్యాణి, కె.స్వాతి,తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్య క్రమంలో దేవరకొండ హాస్టల్స్ ఇన్చార్జ్ మీరా జ్యోతి,తులసిరాం,తదితరులు పాల్గొన్నారు.

## డాన్‌బోస్కోను సందర్శించిన డిఈవో దస్రునాయక్

*చండూరు,20సెప్టెంబర్,ప్రభాతవార్త:*



చండూరు మున్సిపాలిటీలో గల డాన్‌బోస్కో జూనియర్ కళాశాలను నల్లగొండ జిల్లా డిఈవో దస్రు నాయక్ శుక్రవారం సందర్శించారు.ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు విశాలమైన స్థలం ఉన్నదని, అదేవిదంగా గ్రామీణ ప్రాంతాల్లో కార్పోరేట్ స్థాయి విద్యను అందిస్తున్న కళాశాల యాజమాన్యాన్ని కొనియాడారు. అదేవిదంగా విద్యార్థులు ఇంటర్మీడియట్ స్థాయి విద్య,విద్యతో పాటు తమ లక్ష్యం ఎంచుకుని పాఠశాలకు పేరు తెచ్చేవిదంగా చదువులో ఉన్నత శిఖరాలను అధిరోహించా లన్నారు.డిఈవో కళాశాలకు వచ్చిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బాలశౌరిరెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అద్యాపకులు వినోద్ కుమార్,తదితర ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## విహారయాత్రకు బయల్దేరిన భక్తులు

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త** వినాయక నవరాత్రి ఉత్సవాల అనంతరం నిర్వాహకులు నవరాత్రులు భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించిన భక్తులు విహార యాత్రకు వెళ్ళడానికి చెర్వుగట్టు మాజి సర్పంచ్ మల్గ బాలకృష్ణ వారికి వాహనాన్ని ఏర్పాటు చేసి ఉత్సాహంగా యాత్ర చేసి రావాలని భక్తులకు అన్నారు.తమకు విహార యాత్రకు వాహనాన్ని ఏర్పాటు చేసినందుకు బాలకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.




## గణేషునివద్ద అన్న ప్రసాద వితరణ

*చింతపల్లి ,20సెప్టెంబర్,ప్రభాతవార్త:*

చింతపల్లి మండల పరిధిలోని ఘడియ గౌరారం గ్రామంలో బాల గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధునివద్ద నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మహాన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని వరికుప్పల వెంకట్‌రాములు ,మమత దంపతులు ఘనంగా నిర్వహించారు.మొదట విఘ్ననాధుడినిక ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలంతా చల్లగా ఉండాలని పాడిపంటలతో,సుఖ సంతోషాలతో ఉండాలని వినాయకుని మనసారా ప్రార్థించారు.అనంతరం మహాన్నప్రసాద వితరణ కార్యక్రమానికి చేయూతనందించిన వరికుప్పల వెంకట్ రాములు,మమత దంపతులను ఉత్సవ కమిటి సభ్యులు శాలువాతో సత్కరించారు.







# మహిళల పేరిట ఇంటింటికి మహాలక్ష్మి లేఖ

<u>*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:*</u>
మహిళా సాధికారత, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేద ప్రజలపై ఆర్థిక భారం తగ్గించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం అభయహస్తం కార్యక్రమంలో భాగంగా మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తోంది. ఆహార భద్రత కార్డు ఉండి ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారికి ఈ పథకాన్ని అందిస్తున్నారు. రూ.500కె గ్యాస్ సిలిండర్‌తో పాటు రాయితీని నేరుగా లబ్దిదారులు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నారు. అయితే చాలా మంది నుంచి తమకు రాయితీ అందడం లేదనే ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో ఈ పథకం ఉద్దేశాన్ని వివరిస్తూ లబ్దిదారుల చిరునామా పేరిట ప్రభుత్వం లేఖలు పంపుతోంది. మండలానికి వచ్చిన లేఖలను అధికారులు వాటిని గ్రామాల్లోని లబ్దిదారులకు పంపిణీ చేస్తున్నారు.

**లేఖలో ఏముందంటే...**

ప్రియమైన... లబ్దిదారులకు నమస్కారం అని సంభోదిస్తు ఇచ్చిన మాట ప్రకారం అభయహస్తం కార్యక్రమం రూ. 500కె మహాలక్ష్మి ఎల్‌పిజి సిలిండర్ పథకాన్ని అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ పథకం యొక్క లక్ష్యం మహిళా సాధికారత, ముఖ్యంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారిపై ఆర్థిక భారం తగ్గించడం మరియు వారికి కాలుష్య రహిత వంట మాధ్యమాన్ని అందించేందుకు ఈ పథకంలో మిమ్మల్ని లబ్దిదారులుగా ఎంపిక చేయడం జరిగిందని వివరించారు. గత మూడేళ్ల సగటు వినియోగం



ఆధారంగా లబ్దిదారులకు సిలిండర్లను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ రోజు వరకు మీ అర్హత ప్రకారం 9 సిలిండర్లను వినియోగించుకున్నారు. రాయితీ మొత్తం ఆన్‌లైన్ ద్వారా బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నాం. సిలిండర్ ఇంటికి చేరాక నాలుగు రోజుల్లో రాయితీ మొత్తం బ్యాంకు ఖాతాలో జమకాకుంటే 1967, లేదా 180042500333 నెంబర్లను సంప్రదించవచ్చు అని రాష్ట్ర నీటిపారుదల, ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేరు, సంతకం రాష్ట్ర ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి ఫోటోలు తెలంగాణ ప్రభుత్వం చిహ్నంతో పాటు లబ్దిదారుల పేరు, ఎల్‌పిజి ఐడి, ఎఫ్‌పి దుకాణం, రేషన్ కార్డు నెంబర్లు, చిరునామాను ముద్రించారు. వీటిని మండలంలోని ఆయా గ్రామాల్లో లబ్దిదారులకు అందజేస్తున్నారు.

## బదిలీలు సహజం... సేవలు చిరస్మరణీయం

<u>*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:*</u>
చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నుండి నాంపల్లి జెడ్పి ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయుడు నక్కా విజయసారథికి విద్యార్థులు, సహచర ఉపాధ్యాయులు ఆత్మీయ వీడ్కోలు సభను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను బహుకరించారు. హెచ్ఎం ఉపాద్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సహజమని, పనిచేసిన చోట అందించిన సేవలు చిరస్మర ణీయమని, విద్యాభివృద్ధికి విజయసారథి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి. సుధాకర్‌రెడ్డి, జి.



సత్యపాల్, బి. అరుణ, రజిత, పిఆర్‌టియు మండల ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, అరుణ, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శాలివాహన విశిష్ట ప్రతిభా పురస్కారం - 2024కు మండల వాసి ఎంపిక

<u>*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*</u>
రెండు తెలుగు రాష్ట్రాలలోని శాలివాహనులు విద్యారంగంలో కృషి చేసిన "ఉత్తమ గురువులను" కొందరిని ఎంపిక చేసి "శాలివాహన విశిష్ట ప్రతిభా పురస్కారం"ను శాలివాహన చారిటబుల్ ట్రస్ట్ హైదరాబాదు వారు డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా అందజేస్తారు. 2024 పురస్కారాలలో భాగంగా నార్కట్‌పల్లికి చెందిన విద్యావేత్త రాధారపు భిక్షపతి ఎంపికయ్యారు. మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించడంతో పాటు లయన్స్ క్లబ్ ద్వారా వైజాగ్ విశాఖపట్టణంలోని మదర్ థెరిస్సా సంస్థ ద్వారా రాష్ట్ర జాతీయ స్థాయిలలో ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానం పొందారు. కవిగా, రచయితగా వివిధ



సామాజిక సంస్థల నుండి ప్రశంసా పత్రాలను అందుకున్న ఆయన దేవత, జ్ఞాపకాల ఒడిలో అను పుస్తకాలను రచించారు. సామాజిక కుల సేవా రాజకీయ సాహిత్య సంస్థలలో పనిచేస్తూ సేవలందిస్తున్న ఆయన సేవలను పరిగణలోకి తీసుకుని పురస్కారానికి ఎంపిక చేశారు. ఈ నెల 22న సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైద్రాబాదులో ఆయనకు ఈ పురస్కారాన్ని అందజేయనున్నారు. రాధారపు భిక్షపతికి ఈ పురస్కారం లభించడంపట్ల మండల వాసులు అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు.

## అభ్యంతరాలు, తప్పులు ఉంటే సవరించుకోవాలి

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 20 <u>ప్రభాతవార్త</u>** గ్రామ పంచాయితీ ఎన్నికలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్వహించడానికి విడుదల చేసిన నేపథ్యంలో గ్రామ పంచాయితీలలో విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితాలో ఎటువంటి అభ్యంతరాలు కానీ, తప్పులు కానీ ఉన్నట్లయితే సరి చేసు



కోవాలని మండల ఎంపిడిఓ సుధాకర్, గ్రామ పంచాయితీ కార్యదర్శి సుభాన్ తెలిపారు. శుక్రవారం గ్రామపంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో వివిధ పార్టీల నాయకులు, స్థానిక ప్రజలతో ఏర్పాటు చేసిన సమావేశం లో వారు మాట్లాడుతూ వార్డుల వారీగా కానీ, పేర్లలో కానీ ఎటువంటి తప్పులు దొర్లినా వాటిని సరి చేయడానికి దరఖాస్తులు స్వీకరించబడునని ఆయన తెలిపారు. సరైన ఆధారాలతో దరఖాస్తులు చేసుకోవాలని , వాటిని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.

## శ్రీను మృతి పట్ల సంతాపం తెలిపిన దూదిమెట్ల

<u>*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*</u>



మండలంలోని నక్కలపల్లి గ్రామానికి చెందిన మాజి సర్పంచ్ పల్లగొర్ల యాదగిరి కుమారుడు శ్రీను అకాల మరణం చెందడం పట్ల మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృత దేహంపై పూల మాలలు వేసి నివాళులు అర్పించి చెట్టంత కొడుకు మృతితో కుమిలిపోతున్న తండ్రిని, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

## స్టడీ మెటీరియల్ అందజేత

<u>*చిట్యాల, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:*</u>



8వ తరగతి విద్యార్థులకు జాతీయ స్థాయి పోటీ స్కాలర్‌షిప్ పథకం పరీక్షలకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను పల్‌రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పల్‌రెడ్డి రాంరెడ్డి సహకారంతో శుక్రవారం స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాల ఎనిమిదవ తరగతి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. కరుణాకర్‌రెడ్డి ఉపాధ్యాయులు మాధవి, మధుమతి, చిలకరాజు శ్రీనివాస్, కోణం శ్రీనివాస్ పద్మజ, కవిత, సైదులు, శైలజ, ప్రసన్న, మంజుల, శంకరయ్య తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి మున్సిపల్ చైర్మన్ పరామర్శ

<u>*చిట్యాల, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:*</u>



మున్సిపల్ పరిధిలోని రెండో వార్డుకు చెందిన కొత్తకృష్ణారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి కృష్ణారెడ్డి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కౌన్సిలర్‌లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, జగిని బిక్షం రెడ్డి, ఇబ్రహీం, బొబ్బల రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

<u>*చిట్యాల, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:*</u>



చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు శివనేనిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ కార్యకర్త నాగిళ్ళ సుధాకర్ గుండెపోటుతో మరణించారు. కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ బోడ స్వామి సుధాకర్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదువేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. మేడి నరేష్, నూతి సైదులు ముదిరాజ్, రుద్రవరం యాదగిరి, రుద్రవరం సహదేవులు, తిరుమలేష్, శంకు యాదవ్, మేడిమహేష్, మోసిన్ తదితరులు ఉన్నారు.

# పోషకాహారం వినియోగం పట్ల అవగాహన కలిగి ఉండాలి

## సిడిపివో చంద్రకళ

త్రిపురారం,20సెప్టెంబర్,ప్రభాతవార్త:

చిన్నారులు,గర్భిణీ స్త్రీలు,బాలింతలు, కిశోరబాలికల పోషక లోప నివారణకు సమతుల బలవర్ధకమైన పోషక విలువలతో కూడిన ఆహార వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని దామరచర్ల ప్రాజెక్టు సిడిపివో నూనె చంద్రకళ అన్నారు. రాష్ట్రీయ పోషణ్ మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం స్థానిక రైతు వేదికలో జ్యోతి ప్రజ్వలన అనంతరం నిర్వహించిన త్రిపురారం సెక్టార్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ పిల్లలు పోషక లోపానికి గురి కాకుండా అందుబాటులో ఉన్న ఆహార పదార్థాలతో పోషకాహారం తయారు,అందుబాటులోఉన్న ఆకు కూరలు ఎలా వినియోగించుకోవాలో అవగాహన కల్పించారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే బాలామృతం,గుడ్లు,తల్లులకు ఇచ్చే మధ్యాహ్న భోజనాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.తహసీల్దార్ గాజుల ప్రమీల మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు సమయపాలన పాటించి లబ్దిదారులకు తమ సేవలను అందించాలని అన్నారు.మండల వైద్యాధికారి డా.ఆర్.శంకర్ హెచ్‌బి పరీక్షలు నిర్వహించి పరిసరాల , వ్యక్తిగత పరిశుభ్రతలను పాటించాలన్నారు.అనంతరం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపివో నారా బత్తోజు సుధీర్‌కుమార్, ఎపిఎం ఎస్.అశోక్‌కుమార్,న్యాయవాది భవాని , వైద్య ఆరోగ్యశాఖ పర్యవేక్షకులు కమలమ్మ,ఐసిడిఎస్ పర్యవేక్షకులు వెంకటమ్మ, గోపిశెట్టి మల్లేశ్వరి, విజయలక్ష్మి,స్థానిక పంచాయతీ కార్యదర్శి కోడిరెక్క రాజేందర్, అంగన్వాడీ టీచర్లు,వైద్యారోగ్య సిబ్బంది,ఆశ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా రఘునాధపురం మహా గణపతి రథోత్సవం నిమజ్జనోత్సవం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం రఘునాధపురం గ్రామంలో గ్రీన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 16 సంవత్సరాల నుండి అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్న శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం శ్రీ మహా గణేష్ సామూహిక శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ రమ సహిత శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతకల్పం గురించి గ్రామ పౌరోహితులు శనిగల చంద్రశేఖర్ శర్మ భక్తులకు వివరించారు. శ్రీ స్వామివారి వ్రతం చేయడం వల్ల కలిగే శుభ ఫలితాలను ఈ స్వామివారి ఐదు కథల ద్వారా భక్తులకు వివరిస్తూ కలిగే శుభ పలితాలను తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు శ్రీ రమా సహిత శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజలో పాల్గొని భక్తిశ్రద్ధలతో శ్రీ స్వామివారి కథను విని తీర్థ ప్రసాదాలు స్వీకరించి తరించారు. అనంతరం గ్రీన్ యూత్ అసోసియేషన్ శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో సందర్భంగా శ్రీ మహాగణపతి నిమజ్జనోత్సవాన్ని శనివారం సాయంత్రం 5 గంటలకు శ్రీ స్వామివారి నిమజ్జనోత్సవంకు పూలమాలలతో విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దివ్య విమాన రథోత్సవంపై గ్రామ పురవీధులలో అత్యంత భక్తిశ్రద్ధలతో మంగళహారతులతో మేళ తాళాలతో మహిళల కోలాట భజన నృత్యాలతో భక్తుల భజన నృత్యాలతో ఘనంగా శ్రీ స్వామివారిని ఊరేగించి నిమజ్జనం చేయడం జరుగుతుందన్నారు. శ్రీ మహాగణపతి రథోత్సవంలో నిమజ్జనోత్సవం కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులందరూ పాల్గొని శ్రీ స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించి శ్రీ మహా గణపతి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరుతూ గ్రీన్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఈ సందర్భంగా తెలిపారు.



# జాతీయ విపత్తుగా ప్రకటించాలి

## కేంద్రం 10 వేల కోట్ల ప్యాకేజీ ప్రకటించాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

ప్రభాతవార్త, సూర్యాపేట :

కేంద్ర ప్రభుత్వం వరదల వైపరిత్యాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించి తక్షణం సాయంగా 10 వేల కోట్లను ప్రత్యేక ప్యాకేజీగా ప్రకటించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ దగ్గర ధర్నా నిర్వహించి ఏవో సుదర్శన్ రెడ్డికి వినతి పత్రం అంజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనివిని ఎరుగని రీతిలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా భారీ వరదలు వలన పంటపోలాలు నష్టపోయిన రైతులకు ఎకరానికి 30 వేల రూపాయలు ఇండ్లు కోల్పోయిన బాధిత కుటుంబాలకు 50 వేల రూపాయలు నష్ట పరిహారం అందించాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులు ఎకరానికి 25 వేల రూపాయలు చొప్పున, ఇసుక మెటల్ పెట్టిన పోలాల రైతులకు అదనంగా 10 వేల రూపాయలు, ముంపునకు గురైన ఇండ్లు సామాన్లు తడిసిన కుటుంబాలకు 20 వేల రూపాయల తక్షణ సాయంతో పాటు ఇందిరమ్మ ఇల్లు కట్టించి వరదలకు దెబ్బతిన్న కాలువలు చెరువులు రోడ్లు, గుండ్లు పడిన వాటినేయుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేసి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరదలు వచ్చి 20 రోజులు అవుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు జరిగిన నష్టాన్ని అంచనా వేయకుండా నిర్లక్ష్యంగా వ్యవ హరించడం మంచిది కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎల్ల వుల రాములు, అనంతుల మల్లేశ్వరి, జిల్లా కార్యవర్గ సభ్యులు, మేకల శ్రీనివాస్, ఎల్లంల యాదగిరి, ధూ ళిపాల ధనంజయ నాయుడు, కంబాల శీను, బద్దం కృష్ణారెడ్డి, మండవ వెంకటేశ్వర్లు, ఎస్కె లత్తు, దేవర మల్లేశ్వరి, బూర వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు, జిల్లాకౌన్సిల్ సభ్యులు రేమిడాల రాజు, ఏఐటియుసి నాయకులు జడ శ్రీనివాస్, దంతాల రాంబాబు, ఖమ్మంపాటి రాము, తొట్ల ప్రభాకర్, రేగట్టి లింగయ్య, ప్రభాకర్, ఎండి పాషా, మహిళా నాయకురాలు లక్ష్మీ, కోటమ్మ, జానయ్య, ప్రజా సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది

కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రధానోపాధ్యాయులు రమావత్ నాగేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండమల్లేపల్లిలో విద్యార్థినిలకు రక్తపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమతుల్య ఆహారం తీసుకోవాలని, అప్పుడు మాత్రమే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. రక్త పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించుకోవాలని అన్నారు. పాఠశాల విద్యార్థినులు అందరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని డాక్టర్ ఉషారాణి అన్నారు. సుమారు 600మంది విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రసూల్, సీడీపీవో వరలక్ష్మి, సూపర్‌వైజర్ రాణి, యాదగిరి, లలిత, ఆశ పాల్గొన్నారు.



# ముగిసిన రాజాపేట మండల స్థాయి క్రీడోత్సవాలు

**-ప్రతిభ కనపరిచిన క్రీడాకారులను జిల్లా స్థాయికి ఎంపిక**

**-దాత గౌటె లక్ష్మణ్‌కు సత్కారంతో కృతజ్ఞతలు**

రాజాపేట ప్రభాతవార్త:



పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన రాజాపేట మండల స్థాయి క్రీడోత్సవాలు శుక్రవారం ముగిసాయి. రాజాపేట మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదనాంలో రెండవ రోజు వివిధ పాఠశాలలు బాలురు ఖో. ఖో.., వాలీబాల్, కబడ్డీ, అథ్లెటిక్స్ విభాగాలలో పోటీపడి పాల్గొన్నారు. తమ ప్రతిభను కనబరిచారు. కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు సట్టు జయంత అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. 14 నుంచి 17 సంవత్సరాలలోపు బాలురు ఈ క్రీడలలో పాల్గొన్నారు. మొదటగా ఇట్టి 68వ, ఎస్‌జిఎఫ్ రాజాపేట మండల స్థాయి టోర్నమెంట్ పురస్కరించుకొని ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఎంఈఓ జంగిటి కృష్ణ సరస్వతి విగ్రహానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ జంగిటి కృష్ణ, పి.మధు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి.ఆశ బేగంలు వ్యవహరించగా మండల్ నోడల్ ఆఫీసర్ చందా రమేష్, రఘునాధపురం ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్, చల్లూరు ప్రధానోపాధ్యాయురాలు వసంత, బేగంపేట హెచ్‌ఎం శోభ, సోమవారం హెచ్‌ఎం శ్రీనివాసులు, నమిల హెచ్‌ఎం శ్రీనివాస్ రెడ్డి, సింగారం ప్రధానోపాధ్యాయులు రవీంద్రారెడ్డి, పారుపల్లి హెచ్‌ఎం శశి కుమార్, బొందుగుల హెచ్‌ఎం ప్రభాకర్, కురారం ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి, రాజాపేట బాలికల ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు మంజుల, కార్యక్రమానికి భోజనాలు అందిస్తున్న దాత గౌటే లక్ష్మణ్, అన్ని పాఠశాలల పీడీలు పాల్గొని మాట్లాడారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ఎంపిక చేశారు. రాజాపేట మండలానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని, ఉద్యోగాల భర్తీలో కూడా స్పోర్ట్స్ కోట ఉండడం వల్ల ఆటల పట్ల విద్యార్థులు మరింత ఉత్సాహం చూపాలని, ఆటల వల్ల ఆరోగ్యం శరీర దారుఢ్యం మేధాసంపత్తి పెరుగుతుందన్నారు. ఏ క్రీడలలో విద్యార్థులు ఉత్సాహం చూపుతున్నారో అట్టి విషయాన్ని గుర్తించి మండలంలో పీడీ లందరూ సమిష్టిగా కృషిచేసి వారి నైపుణ్యాన్ని వెలికి తీసి క్రీడలలో గుర్తింపు వచ్చేలా రాణించేలా కృషి చేయాలని కోరారు. భోజన దాతలు గౌటి లక్ష్మణ్ సంధిలా భాస్కర్ గౌడ్‌లను, బహుమతి దాతలు ఆరుట్ల సుశీలలకు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. సత్కరించారు. దాతల ప్రోత్సహం ఎంతో గొప్పదని వారు ప్రశంసించారు. ఎస్‌జిఎఫ్ మధుసూధన్, బొందుగుల పీడీ ఐలోని శోభారాణి తదితరులు ఉన్నారు.

# కొద్దిపాటి వర్షానికే మునిగిపోతున్న చైరస్తా

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

గత ప్రభుత్వం హయాంలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులలో భాగంగా చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేయకపోవడంతో కొద్ది పాటి వర్షాలకే రోడ్డు పూర్తిగా మునిగిపోయింది.శుక్రవారం సాయంత్రం నార్కట్‌పల్లిలో కురిసిన కొద్దిపాటి వర్షానికే చౌరస్తా వద్ద మోకాళ్ళలోతు నీరు నిలవడంతో వాహనదారులో ఎన్నో అవస్థలు పడుతున్నారు.గతంలో అధికారులకు ఎన్ని సార్లు విన్నవించుకున్నా కాంట్రాక్టరు యధేచ్ఛగా చేపట్టిన పనుల కారణంగా చౌరస్తాలో సమానమైన ఎత్తులేకుండా ఉన్న రోడ్డు మరియు మూల మలుపు వద్ద రోడ్డు అసలే ప్రమాదకరంగా ఉంది, దీనికి తోడు వర్షం కారణంగా మరింత ప్రమాదకరంగా మారి ఎప్పుడు ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకుంటాయోనని స్థానికులు ఆందోళణ చెందుతున్నారు.అధికారులు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోలేదు సరికదా, మరమ్మత్తులు కూడా చేపట్టకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డుకు , ప్రజల ఆందోళణకు ముక్తి ఎప్పుడు లభిస్తుందో చూడాలి మరి....






# సొరంగం మార్గం పనులు పూర్తి చేయాలి

-మూసి సుందరీకరణకు నిధులు కెటాయించాలి

-మంత్రుల బృందానికి వినతి పత్రం అందజేసిన సీపీఎం నాయకులు



**నల్లగొండ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:** సొరంగ మార్గం పనులు పూర్తి చేయడానికి తగిన విధులు కెటాయించి డిండి ఎత్తిపోతల లిఫ్టు పథకం డీపీఆర్‌ను ఆమోదించాలని, మూసి సుందరీకరణకు నిధులు కెటాయించాలని నల్లగొండ జిల్లాకు వచ్చిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క, సాగునీటి పారుదల శాఖ మాత్యులు ఎస్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్డు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రుల బృందానికి నల్లగొండ సీపీఐఎం జిల్లా కమిటీ శుక్రవారం వినతి అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానం ప్రకారం నల్లగొండ జిల్లా ప్రాజెక్టులకు పూర్తిగా అఖిలపక్ష సమావేశం పిలిచి తగిన నిధులు విడుదల చేయాలని మంత్రులను కోరారు. డిండి ఎత్తిపోతల పథకంలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ నిధులు కెటాయించాలని, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ వర్తింప జేయాలని, పూర్తి నిర్వాసితులకు బహిరంగ మార్కెట్‌లో ఉన్న ధరను భూమికి ఇవ్వాలని కోరారు. మూసి సుందరీకరణకు నిధులు కెటాయించి మూసిలో ఉన్న సిల్ట్‌తో పాటు కుడి ఎడమ కాలువల రిపేర్లు చేసి షట్టర్లు బిగించాలన్నారు. ఈ ప్రభుత్వం ప్రాజెక్టు పనుల పురోగతిపై ప్రతి నెల సమీక్ష సమావేశాలు పెట్టి కాలపరిమితి నిర్ణయించాలని మంత్రులు కోరారు. మీ ప్రతినిధి బృందం చేసిన సలహాలు సూచనలను గమనంలో పెట్టుకుంటామని చెప్పారు. వినతి పత్రం అందజేసిన వారిలో సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా నాయకులు తుమ్మల వీరారెడ్డి, నారి అయిలయ్య, డబ్బికార్ మల్లేశం, బండ శ్రీశైలం, కూనిరెడ్డి నాగిరెడ్డి, చిన్నపాక లక్ష్మీనారాయణ, వి.వెంకటేశ్వర్లు ఉన్నారు.

## స్పేస్ టెక్నాలజీ ఇంజనీరింగ్ పై విద్యార్థులకు అవగాహన

*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :*



చిట్యాల మండలం వనిపాక గ్రామంలోని జిల్లా పరిషత్ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్పేస్ టెక్నాలజీ, ఎరోనాటికల్ ఇంజనీరింగ్ మొదలైన అంశాలపై శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ (ఎన్ఆర్ఎస్సీ) విశ్రాంత జూనియర్ ఇంజనీర్ డాక్టర్ తెలగమల్ల రఘువర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నింగిలోకి ఉపగ్రహాలను తీసుకెళ్లే రాకెట్లను అంతరిక్షంలోకి ఏవిధంగా పంపిస్తారు. అందుకు సంబంధించిన గణిత నియమాలను విద్యార్థులకు స్మార్ట్ బోర్డు సహాయంతో వివరించారు. అక్షాంశాలు, రేఖాంశాలను ఉపయోగించి అంతరిక్షంలోకి పంపిచిన ఉపగ్రహాలు చాయాచిత్రాలను తీసే విధానాన్ని, వీటి ఉపయోగాలను విద్యార్థులకు తెలిపారు. స్పేస్ టెక్నాలజీ ఇంజనీరింగ్‌పై ఆసక్తిని పెంచే ఎరోనాటికల్ రిమోట్ సెన్సింగ్ విభాగాల పనితీరును వర్ణించారు. ప్రతివిద్యార్థి ప్రాథమిక స్థాయి నుండే అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ విభిన్న రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. స్పేస్ టెక్నాలజీపై విద్యార్థులు దృష్టి సారించాలని, ఆ దిశగా ఉన్నత విద్యానభ్యసించాలని దీంతో ఎన్నో అవకాశాలు వస్తాయని వీటిని అందిపుచ్చుకోవాలని అన్నారు. అనంతరం రఘువర్మను హెచ్ఎం, ఉపాధ్యాయులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. జ్ఞాపికను బహుకరించి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బాణాల శ్రీనయాచారి అధ్యక్షతన నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల దంతూరి సైదులు గౌడ్, గంపల రవీందర్ రెడ్డి, చొల్లేటి నరసింహచారి, నజీరున్నీసా బేగం, కవిత, విజయ, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## లారీ, డిసిఎం అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

*చింతపల్లి,20సెప్టెంబర్,ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని లారీ అసోసియేషన్ మినీ ట్రాన్స్‌పోర్ట్ డిసిఎం అసోసియేషన్ సమావేశం మండల కేంద్రంలోని లారీ అసోసియేషన్ ఆఫీస్ వద్ద శుక్రవారం నూతన కమిటీని వెంకటయ్య,యాసిన్‌బాబా ,షాబుద్దీన్, ముష్రాఫ్‌ల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.లారీ అసోసియేషన్ అధ్యక్షు లుగా కొప్పుల యాదయ్యగౌడ్,ఉపాధ్యక్షులుగా అనంతుల కాట మయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎండి ఆదిల్,కోశాధికారి ఎండి గౌస్, కార్య దర్శులుగా పగడాల సైదులు,కమిటి సభ్యులుగా ఆదిమల్ల రమేష్,కూడాల వెంకటయ్య, ఎండి ఇబ్రహీం,నూనె అశోక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిదంగా మినీ ట్రాన్స్‌పోర్ట్ డిసిఎం అసోసియేషన్ ఏర్పాటు చేయడం జరిగింది.గజ్జ శీను అధ్యక్షులుగా,ఎండి చాంద్‌పాషా ఉపాధ్యక్షులుగా గోవిందు పరమేష్ ప్రధాన కార్యదర్శిగా జాహెద్,కార్యదర్శిగా ముంత నిరంజన్,జగదీష్‌యాదవ్‌లను ఎన్నుకున్నారు.

## క్యాబినెట్ నిర్ణయాన్ని కేంద్రం వెంటనే వెనక్కి తీసుకోవాలి

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*




రైతుల గురించి చర్చించి రైతు మద్దతు ధర చట్టం తీసుకురావాల్సింది పోయి జమిలి ఎన్నికల విధానాన్ని ముందుకు తీసుకువచ్చి ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్న మోడీ ప్రభుత్వం తక్షణమే జమిలి ఎన్నికల విధానాన్ని కేంద్ర క్యాబినెట్ వెనక్కి తీసుకోవాలని ప్రతి పక్ష పార్టీలతో చర్చలు జరపాలని సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కమిటి సభ్యులు ఎస్ఆర్.వెంకటేశ్వర్లు మరియు మండల కమిటి సభ్యులు డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ 2029 నుండి ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం అన్నారు.అన్ని పార్టీలు వ్యతిరేకిస్తున్నా మొండిగా ముందుకు సాగడం పై అసహనం వ్యక్తం చేశారు.ప్రతిపక్షాలను కాదని కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం సరైంది కాదని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలేక అల్లాడుతుంటే రైతుల గురించి పట్టించుకోకుండా ఎన్నికలపై దృష్టి పెట్టారని ఆరోపించారు.కార్యక్రమంలో మాజి వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి. మండల కమిటి సభ్యులు చింతపల్లి బయ్యన్న, దండు రవి, అర్ధం శ్రీను, దండు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో ట్రినిటీ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

*చౌటుప్పల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 68వ పాఠశాలల అండర్ 14,అండర్ 17 బాల బాలికల క్రీడా కారుల మండల స్థాయి సెలక్షన్ పోటీల్లో ట్రినిటీ పాఠశాలకు చెందిన బాల బాలికలు ఉత్తమ ప్రతిభ కనపర్చారు. అండర్ 14 బాలికల విభాగంలో కోకోలో ఎన్.చరణ్, పి.వినీల్, అండర్ 14 కబడ్డీ విభాగంలో జి.కౌశిక్, ఎస్.నర్సింహా, కె.మనోజ్, అండర్ 17 బాలుర విభాగంలో ఎస్.శ్రీహర్ష, జై.రజనీ కాంత్‌లు ఉత్తమ ప్రతిభ కనపర్చి జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైటన్లు పాఠశాల ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, చైర్మన్ కెవిబి. కృష్ణారావులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాల ఆవరణలో అభి నందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు మహేష్, కిరణ్, వెంకటేష్, కరుణాకర్, సుమతి, వినోద, స్కూల్ గేమ్స ఫెడరేషన్ కార్యదర్శి బూక్యా నాయక్, జెడ్పీ ఉన్నత పాఠశాల తంగడపల్లి ప్రధానోపాధ్యాయులు భార్గవి, వ్యాయమ డైరెక్టర్లు, ఉపాధ్యాయులు లింగయ్య, కృష్ణయ్య, సునిత, శ్రీదేవి తదితరులున్నారు.

## గెస్ట్ ఫ్యాకల్టీకి దరఖాస్తుల ఆహ్వానం

*డిండి,సెప్టెంబర్ 20,ప్రభాతవార్త*

డిండిలోని తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో పనిచేసేందుకు గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డిండి తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి.నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను సెప్టెంబర్ 21వతేదీ నుంచి 23వతేదీ వరకు అందజేయాలన్నారు.మొత్తం ఏడు ఖాళీలు ఉన్నాయని, పిజిటి తెలుగు 1, ఇంగ్లీష్ 1, మ్యాథ్స్ 2,ఎకనామిక్స్ 1, కామర్స్ 1,టిజిటి ఇంగ్లీష్ 1 మొత్తం ఏడు పోస్టులన్నారు. పిజిటికి ఎం.ఏ /యం.యస్సీ,మరియు బిఈడి,(పిజి బిఈడి) ఉండాలని, టిజిటికి డిగ్రీతోపాటు బిఈడి గానీ టెట్ గానీ ఉండాలని ప్రిన్సిపల్ నారాయణరెడ్డి తెలిపారు.

## ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

*కట్టంగూర్, సెప్టెంబర్ 20,ప్రభాతవార్త*

మండలకేంద్రమైన కట్టంగూర్‌లో శుక్రవారం మండల ఫోటో అండ్ గ్రాఫర్స్ అసోసియేషన్‌కు ఎన్నికలను నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల్లో మండల అధ్యక్షులుగా వేముల బొబ్బిలి రాజాగౌడ్, ప్రధాన కార్యదర్శిగా గుడిసె రవి, కోశాధికారిగా కాడింగు కుమార్ గెలుపొందారు.ఈ ఎన్నికలను జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డి, ఎన్నికల కమిటీ సభ్యులు నాగోజు వెంకటాచారి, యల్మకంటి వెంకన్నగౌడ్, మేకల వీరాలాల్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ భరోసా ఇన్‌చార్జి నక్క జానయ్య, జిల్లా ఉపకోశాధికారి గుమ్మడవెల్లి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి జిల్లేపల్లి వెంకట్, జిల్లా కార్యవర్గసభ్యులు వేణు, ఫోటోగ్రాఫర్లు శ్రీరామోజు సత్యనారాయణచారి, ఐ.సాయికుమార్, యల్మకంటి శ్రీనివాస్‌గౌడ్,శ్యామల తుకారామ్, సురేష్, కొండయ్య, మేడి చిన్నబాబు, షిగ శ్రీనివాస్‌గౌడ్,నల్ల నరేష్, విక్టరీ, దాసరి సతీష్, దాసరి రవి, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.



## పౌష్టికార ప్రాముఖ్యతపై అవగాహన

### -మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత

మిర్యాలగూడ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

కిషోర్ బాలికలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతో పాటు పోషక విలువలతో కూడిన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత అన్నారు. రాష్ట్రీయ పోషణ్ మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని గాంధీనగర్ సెక్టార్ పరిధిలోని చైతన్య ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, కిశోర్ బాలికలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న బాలామృతం, గుడ్లు మధ్యాహ్న భోజనం పథకంలో సమతుల పోషకవిలువలతో కూడిన పౌష్టికాహారం అందుతుందన్నారు. ఆకుకూరలు, కూరగాయల వినియోగం పట్ల శ్రద్ధ వహించి విరివిగా వాటిని వాడాలన్నారు. బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుండి రెండేళ్ల వరకు తీసుకోవాల్సిన వంద రోజుల ప్రణాళిక సంరక్షను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నజీమాబేగం, పాఠశాలప్రిన్సిపల్ జయంతి, అంగన్‌వాడీ టీచర్లు నాగమణి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.



## పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

వేములపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



పోషకాహారంతోనే గర్భిణీలు, బాలింతలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పరిమి రజిని అన్నారు.శుక్రవారం వేములపల్లి మండలం అమగనల్లులో అంగన్‌వాడీ కేంద్రం-2లో నిర్వహించిన పోషణమాసోత్సవాల్లో ఆమె మాట్లాడుతూఅంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహారం పంపిణీ చేస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెడ్‌మాస్టర్‌యోగేశ్వర్‌రావు, యుపిఎస్ ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ, అంగన్‌వాడీ టీచర్లు అనిత, కాంతమ్మ, అనూష, విజయ, శారద, అశావర్కర్లుసుందరమ్మ, అన్నపూర్ణ, ఆయాలు సంధ్య, సరిత, కిశోరబాలికలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రతిభకనబర్చి ఉన్నతస్థాయికి ఎదగాలి

మిర్యాలగూడ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



విద్యార్థులు ప్రతిభకనబర్చి ఉన్నతస్థాయికి ఎదగాలని మిర్యాలగూడ మండల విద్యాధికారి ఎం.బాలాజీనాయక్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ అధ్వర్యంలో నిర్వహించిన క్రీడల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూపాఠశాలస్థాయిలోనే క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.. క్రీడా పోటీల్లో ప్రతిభకబర్చిన విద్యార్థులకు దాత గుడిపాటి నవీన్ బహుమతులు అందజేశారు. ఎ నూకల వేణుగోపాల్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, కౌన్సిలర్ లావూరి రవినాయక్, పిఇటీలు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటరత్నం, వెంకటయ్య, శోభారాణి, షహీద్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత కొర్ర కృష్ణకాంత్‌నాయక్, ట్రస్మా అధ్యక్షులు కందాల శ్రీనివాసాచారి, సాయి శ్రీనివాస్, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పంట రుణాలకోసం రైతుల అరిగోస

### అన్నదాతకు తప్పని తిప్పలు

### బ్యాంకు చుట్టూ రైతుల ప్రదక్షిణలు,పట్టింపు లేని సంబంధిత అధికారులు




పెన్‌పహాడ్ ,20సెప్టెంబర్,(ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతు కుటుంబంలో 2 లక్షల రూపాయలు మాఫీ చేసి తిరిగి రుణాలు పొందే అవకాశం కల్పించింది.కానీ ఆ పంట రుణాలకోసం గత రెండు నెలలుగా చెప్పులు అరిగేలా తిరుగుతున్నా సంబంధిత అధికారులు స్పందించక పోవడంతో రైతన్నలకు అరగోస తప్పడం లేదనే చెప్పాలి.మండల పరిధిలోని నాగులపాటి అన్నారం బ్రిడ్జి గ్రామంలోని ఎస్‌బిఐ చుట్టూ పంట రుణాలకోసం రైతులు గత 2 నెలలుగా ప్రతి రోజూ తిరుగుతూనే ఉన్నారు కానీ సిబ్బంది నిర్లక్ష్యమో ,అవగాహన లోపమోగాని 300ల నుండి 500 ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని,వాటిని పరిష్కరించే దిశగా బ్యాంకు అధికారులలో ఎటువంటి చలనం లేదని వాపోతున్నారు. బ్యాంకుల



చుట్టూ తిరగాలో,లేక పంట పొలాలవైపు తిరగాలో అర్థంకాని అయోమయ స్థితిలో రైతాంగం కొట్టుమిట్టాడుతున్నారు. అధికారుల్లో స్పందన లేకపోవడంతో ప్రభుత్వం రైతు భరోసా అం దించ కపోవ డంతో పెట ్టబడులకోసం ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్దకు అప్పుకోసం పరిగెత్తాల్సిన దుస్థితి ఏర్ప డిందని రైతులు తమ ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.ఈ బ్యాంకు కింద అనంతారం,పొట్ల పహాడ్,అన్నారం,నారాయణ గూడెం, సింగారెం డ్డిపాలెం,నాగులపహాడ్ ,అన్నారం బ్రిడ్జి తదితర గ్రామాల రైతులకు ఈ బ్యాంకు ద్వారానే రుణాలు పొందాల్సి ఉంది.అనంతారం గ్రామానికి చెందిన రైతు మామిడి అంబేద్కర్ మాట్లాడుతూ ప్రభుత్వమేమో రైతులకు బాసటగా నిలబడాలని ,తక్కువ వడ్డీకే పంట రుణాలు అందించేందుకు కృషి చేస్తున్నామని , ప్రైవేటు వ్యాపారుల వద్దకు రుణాల కోసం వెళ్లవద్దని ,ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దోపిడీకి అడ్డుకట్ట వేస్తామని పలు సందర్భాల్లో చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం అట్టి హామీలు అమలు కావడంలేదని అన్నారు. ఈ బ్యాంకులో మేనేజర్ సాఫ్ట్‌వేర్ అనుభవం లేకపోవడంతో రుణాలకోసం ధరఖాస్తు చేసుకున్న రైతుల ధరఖాస్తులన్నీ పెండింగ్‌లోనే ఉన్నాయని, పై అధికారులతో మాట్లాడితే ప్రత్యామ్నాయం ఏర్పాటు చేస్తామని ఇంతవరకు చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దోపిడీని అరికట్టాలంటే బ్యాంకులో సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి రైతులకు రుణాలను మంజూరు చేసి ఊరట కలిగించాలని అన్నారు. ఇకనైనా ప్రభుత్వ అధికారులు ఇటువంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి తక్షణమే మాఫీ అయిన రుణాలకు ,తిరిగి రుణాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకొని రైతులకు భరోసా కల్పించాలని రైతులు వేడుకుంటున్నారు.

మిర్యాలగూడ వార్త

## వైభవంగా సామూహికకుంకుమార్చనలు

మేళ్లచెరువు సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో శుక్రవారం సందర్భంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, దైవనామ స్మరణ భజనలు, గుడి సేవలు, హారతులు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ,శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నరగిరినాథుని రంగభట్టరాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, స్వర్ణ యాజి వెంకటనారాయణ, జ్యోష్యుల శ్రీరామచంద్రమూర్తి, బొర్రా రాజగోపాలం, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టీపిసిసి లీగల్‌సెల్ హ్యూమన్ రైట్స్, ఆర్టీఐ సెల్ కన్వీనర్‌గా అనీఫ్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



టీపిసిసి లీగల్‌సెల్, హ్యూమన్ రైట్స్, ఆర్టీఐసెల్ కన్వీనర్‌గా మిర్యాలగూడ మండలం అలగడప గ్రామానికి చెందిన అనీఫ్‌పాషా నియమితులయ్యారు. ఈమేరకు టిపిసిసి లీగల్‌సెల్ చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు అనీఫ్ తెలిపారు. హైకోర్టు న్యాయవాదిగా పనిచేస్తున్నఅనీఫ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన అశోక్‌గౌడ్, కాంగ్రెస్ అధిష్టానానికికృతజ్ఞతలు తెలిపారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయి

వేములపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయని మండల విద్యాధికారికి బాలాజీనాయక్ అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మండలస్థాయి క్రీడలను ఎస్ఐ విజయ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాలురకు అండర్-14,17 క్రీడల్లో ఖోఖో, కబడ్డీ, ఇతర పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు క్రీడల్లో ప్రతిభచూపించి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమేష్, లక్ష్మణ్‌నాయక్, సత్యనారాయణ,సుజాత, కెజిబివి ఎస్ఓ వసంత, పిడిలు దేవేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, పిఇటి ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మాలి కాంతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలి

## మల్లు నాగార్జునరెడ్డి

నూతనకల్,20సెప్టెంబర్,(ప్రభాతవార్త):




మండల కేంద్రంనుండి తుంగతుర్తి మండల పరిధిలోని సంగెం వరకు గుంతలమయమైన రోడ్డును వెంటనే పునర్నిర్మాణం చేపట్టాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తుంగతుర్తి మండల పరిధిలోని సంగెం నుండి నూతనకల్ మండల కేంద్రం వరకు కొనసాగిన పాదయాత్రకు ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజి ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ మండల కేంద్రంనుండి తిమ్మాపురంవరకు రోడ్డు మంజూరు అయ్యిందని ,348 లక్షల నిధులతో రోడ్డు పునర్నిర్మాణం చేపడతామని శంకుస్థాపన,శిలాఫలకం వేశారని,నేటి వరకు పనులు జరగలేదని ప్రయాణికులు ఇబ్బందులకు పడుతున్నారని అన్నారు.వెంటనే గుంటలను పూడ్చి పునర్‌నిర్మాణం చేపట్టాలని,లేనిఎడల పోరాటాన్ని ఉధృతం చేస్తామని గ్రామ ప్రజలతో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు.అనంతరం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐఎం కమిటీ సభ్యులు పులుసు సత్యం,రైతుసంఘం,ప్రజా నాట్య మండలి,సిఐటియు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక నిర్వహణ

నూతనకల్,20సెప్టెంబర్,(ప్రభాతవార్త):



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెలక్షన్స్‌లో భాగంగా మండల స్థాయి క్రీడాకారుల ఎంపికను శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 14నుండి 17 సంవత్సరాల వయసు గల సుమారు 200మంది బాల బాలికలకు కబడ్డీ,ఖోఖో ,వాలిబాల్ ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సునీత,ఎంపివో శశికళ,మండల విద్యాధికారి రాములునాయక్,పంచాయతీ కార్యదర్శి రవిశర్మ,వ్యాయామ ఉపాధ్యాయులు కె.సమత, కల్పన,విజయలక్ష్మి,వెంకటేశ్వర్లు,రజిత,ఉపేందర్‌రెడ్డి,అనిత,సరిత,రమేష్,రామ్‌కుమార్ రెడ్డి, ఉమేష్‌రెడ్డి,రావుల హనుమంతు,ఉపాద్యాయిని,ఉపాద్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల, పాఠశాలల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం

**-తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) జిల్లా ప్రధాన కార్యదర్శి కొమిరెల్లి భాస్కర్ రెడ్డి**

రాజాపేట (ప్రభాతవార్త):

రాజాపేట మండలంలో తపస్ సభ్యత్వ అభియాన్ కార్యక్రమానికి రెండో రోజు శుక్రవారం ఉపాధ్యాయ లోకం నుండి విశేష స్పందన లభించిందని సంఘ నాయకులు తెలిపారు. మండలంలో కార్యక్రమంలో పాల్గొన్న తపస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి కొమిరెల్లి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం స్పందించే వరకు ఉపాధ్యాయుల పాఠశాలల సమస్యల పరిష్కారం కోసం తపస్ నిరంతరంగా పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ రాజాపేట మండల ప్రధాన కార్యదర్శి పున్న సత్యానంద్, జిల్లా ఉపాధ్యక్షులు పలుగుల రాజు, సంఘ సభ్యులు నాందేవ్, మోహన్ కుమార్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తపస్ సభ్యులు రాజాపేట మండలంలోని జెడ్పీహెచ్ఎస్, యుపిఎస్, పీస్ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.



## వైద్య ఆరోగ్య సిబ్బందికి ఘన సన్మానం

పెన్‌పహాడ్,20సెప్టెంబర్,(ప్రభాతవార్త):



గత కొంతకాలంలగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించి బదిలీపై వెళుతున్న తమ తోటి వైద్య ఆరోగ్య సిబ్బంది పిహెచ్‌సి అనంతలక్ష్మి,సూపర్వైజర్ శ్రీలక్ష్మి,ఎఎన్ఎం కళావతి,ల్యాబ్ టెక్నీషియన్ రాజు,ఎల్‌డిఏ నరసింహరాజులను శుక్రవారం మండల కేంద్రంలో పిహెచ్‌సి డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.బదిలీపై వెళుతున్నవారిని పూలదండలు,శాలువాలతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.అనంతరం వారితో తమకున్న అనుబంధాన్ని,వారు అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ విధులు ఎక్కడ నిర్వహించినా అంకితభావంతో చేస్తే గుర్తింపు ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పిహెచ్‌సిఎన్ శశిరేఖ,హెచ్ఈవోలు చంద్రశేఖర్ రాజు,శ్రీనివాస్,సూపర్వైజర్ జానకమ్మ,హెచ్ఏ వెంకటరమణ,వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలు

పెన్‌పహాడ్,20సెప్టెంబర్,(ప్రభాతవార్త):



టిబి నివారణలో భాగంగా యాక్టీవ్ కేస్ ఫైండింగ్ క్యాంపు మండల పరిధిలోని మాచారం గ్రామంలో శుక్రవారం హెచ్ఈవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయవ్యాధి వ్యాప్తి ,లక్షణాలు, ఇతరులకు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా గ్రామంలో 10మంది టిబి అనుమానితులవద్ద శాంపిల్స్ సేకరించడం జరిగిందని ,వాటి రిజల్స్ రెండు రోజుల్లో వస్తుందని తెలిపారు.ఈ పరీక్షల్లో పాజిటీవ్ వస్తే మందులను అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్టీ హేమాంబి,హెచ్ఏ ఎన్.వెంకటరమణ,ఏఎన్ఎంలు డి.వీరమ్మ,పి .దుర్గా భవాని, ఆశాలు పద్మ,భద్రమ్మ, కవిత,వెంకటరమణ,పిఎస్ వెంకటలక్ష్మి,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## గణనాధునికి ప్రత్యేక పూజలు

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):

మండల పరిధిలోని గ్రామంలో బజరంగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని వద్దకు ముఖ్యఅతిధిగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి విచ్చేసి గణనాధునికి ప్రత్యేక పూజలు చేసి శోభాయాత్ర ప్రారంభించారు. నవరాత్రులు ముగించుకొని గంగమ్మ వడిలోకి శోభాయాత్రగా బయలుదేరుతున్న సందర్భంగా ఈ ప్రాంతంలో వర్షాలు బాగా పడి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, సురేష్, విజయ్, బజరంగ్ యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.






## కోతకు గురైన రోడ్డు

**పట్టించుకోని అధికారులు**

మోతె,20సెప్టెంబర్,(ప్రభాతవార్త):



మండలంలోని ఉర్లుగొండ గ్రామ పరిధిలోని మల్లెం చెరువుకట్టపై ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు కోతకు గురైంది. ఈ రహదారిగుండా వెళ్లే రావికుండా తండా ,నరసింహాపురం,తుమ్మగూడెం, తదితర గ్రామాలకు చెందిన వాహనదారులు రాత్రి సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ రోడ్డు కోతకు గురై 15 రోజులు గుడుస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో వాహనాదారులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల ఉర్లుగొండ గ్రామానికి చెందిన ద్విచక్రవాహనదారుడు ఈ గుంతలో పడి తీవ్ర గాయాలు అయ్యాయి.అసలే మూలమలుపు కావడంతో భారీ వాహనాలు వెళుతున్న సమయంలో ప్రమాదం జరిగినట్లయితే భారీ ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉంటుందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఉపేక్షించేదిలేదు

**ఎస్ఐ మహేందర్‌నాథ్**

నూతనకల్,20సెప్టెంబర్,(ప్రభాతవార్త):

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేదిలేదని స్థానిక ఎస్ఐ మహేందర్‌నాథ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన 10మందిని తహసీల్దార్ ముందు లక్ష రూపాయల పూచికత్తుపై బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు.

## బిసిల మేలుకొలుపు సభను విజయవంతం చేయాలి

నూతనకల్,20సెప్టెంబర్,(ప్రభాతవార్త):

75 సంవత్సరాలుగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బిసిలకు అన్ని రంగాల్లో తీవ్ర అన్యాయం జరుగుతుందని ,ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తున్నారని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనంతుల రామ్మూర్తిగౌడ్ ఆవేధన వ్యక్తం చేశారు.శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో 60శాతం ఉన్న బిసి జనాభా ఒక్క ఎమ్మెల్యే ఉండటం సిగ్గు చేటన్నారు.ఇది అగ్రకుల కుట్రపూరిత రాజకీయం అన్నారు.ఇకనైనా బిసిలు మేలుకోవాలని ,హక్కులు తెలుసుకోవాలని హితవు పలికారు.బిసిలు ఓట్లు అమ్ముకోవద్దని అన్నారు. త్వరలో మండలంలో బిసిల మేలుకొలుపు సభ నిర్వహిస్తామని,మండలంలోని బిసి కుల సంఘాలు,క విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదం

## -రఘురాం రెడ్డి

మోటకొండూర్ ప్రభాతవార్త:



మోటకొండూర్ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ప్రధానోపధ్యాయులు రఘురాం రెడ్డి అన్నారు. మండల స్థాయి సీనియర్ బాలురు, బాలిక విభాగం కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడల టీమ్ ఎన్నిక సందర్భంగా సెలక్షన్ శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కేతిరెడ్డి రఘురామ్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసం పెంపొందిస్తాయని, మండల స్థాయిలో మంచి ప్రతిభ కనపరిచి యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి క్రీడలలో మోటకొండూర్ మండలానికి మంచి పేరు తేవాలని, మంచి క్రీడా కారులుగా పేరు తెచ్చుకోవాలని, అలాగే క్రీడలతో పాటు చదువులో కూడా మండలంలో విద్యార్థులు తమ ప్రతిభను కనబరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు, రాజగోపాల్, ప్రభాకర్ రెడ్డి, ఫీజికల్ డైరెక్టర్ నాతి మల్లేష్, రఘువీర్, రవి, గోపాల్, నాగరాజు, గండమల్ల విశ్వరూపం, శ్రవణ్ కుమార్, రాజశేఖర్ రెడ్డి, భాగ్యశ్రీ, భవాని, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# కిషోర బాలికలు, గర్భిణీలు, బాలింతలకు అందించే ప్రోత్సాహకం ఒక వరం

## -నమిలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహాసభ

రాజాపేట ప్రభాతవార్త:



పోషణ మాసంలో భాగంగా రాజాపేట సెక్టార్‌లోని నెమల గ్రామంలో శుక్రవారం మహాసభను ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాజాపేట సూపర్వైజర్ రమణ అధ్యక్షతన తల్లుల, కిశోర బాలికల సమావేశం ఏర్పాటు చేసి నేటి కిషోర బాలికలే రేపటి తల్లులని, కిశోర ప్రాయం నుంచే మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, బాలికలేవరికి కూడా రక్తహీనత లేకుండా జాగ్రత్త పడాలని, ప్రతినెల ఆరోగ్య కార్యకర్త సహాయంతో రక్త పరీక్ష చేయించుకొని, హిమోగ్లోబిన్ శాతం తక్కువ ఉంటే తప్పకుండా ఐరన్ టాబ్లెట్లు ప్రతిరోజు వేసుకోవాలని, భోజనంలో ప్రతిరోజు ఆకుకూరలు, మంచి కూరగాయలు, గుడ్డు, పాలు తీసుకునేటట్టు జాగ్రత్త వహించాలని, మనదేశంలో కొన్ని రాష్ట్రాలలో కిషోర బాలికలకు కూడా అంగన్వాడీ కేంద్రం నుంచి పౌష్టికాహారాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. మన రాష్ట్రంలో ఈ విధమైన పథకం ఇంకా అమల్లోకి రాలేదని, త్వరలో వస్తుందని వివరించారు. గర్భిణీ స్త్రీలు కూడా ప్రతి నెల ఆరోగ్య తనిఖీలు చేయించుకొని మంచి ఆహారంతో పాటు డాక్టర్ సలహా మేరకు వ్యాయామం కూడా ప్రతిరోజు చేయాలని, గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పు చేయించుకోవాలని తెలిపారు. కాన్పు అయిన అరగంటలోపే ముర్రుపాలు తప్పనిసరిగా బిడ్డకు పట్టించాలని కుటుంబ సభ్యులకు ప్రయోజనాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పద్మ, శోభారాణి, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు. అదేవిధంగా రాజాపేట సెక్టర్‌లోని వివిధ గ్రామాలలో శుక్రవారం మహాసభలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు ప్రాధాన్యత కల్పించాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



మహిళా భద్రతకు ప్రాధాన్యత కల్పించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ అన్నారు. శుక్రవారం 5వ సంఘం రెండవ మండల మహాసభను తుర్కపల్లి మండల కేంద్రంలోని రవీందర్ రెడ్డి భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నేటి సమాజంలో మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, బాధితులకు న్యాయం జరగడానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని అన్నారు. నేటి సమాజంలో ఒంటరిగా ఆడపిల్లలు, మహిళలు తిరిగే పరిస్థితి లేదని, మహిళల భద్రతకు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నేటి పాలకులు, ప్రజా సమస్యల్ని విస్మరించారని మహిళల భద్రత గాలికొదిలేసారని అన్నారు. మహిళలకు రక్షణ చట్టాన్ని కఠినంగా అమలు చేసి నిందితులకు శిక్ష పడే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. అనంతరం నూతన మండల కమిటీ 9 మందిని ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా తూటి విజయ, ఆవుల కలమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భూక్య లక్ష్మీ, అనిత, మాధవి, సుమలత, పద్మ, సత్యమ్మ పాల్గొన్నారు.

# స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 68వ మండల స్థాయి టోర్నమెంట్

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం రాంపూర్ గ్రామంలో గల మోడల్స్ స్కూల్ జూనియర్ కళాశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14, 17 బాలికల కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ క్రీడలను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అంబటి శోభారాణి ప్రారంభించారు. క్రీడలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల సెక్రెటరీ సోలిపురం వెంకటరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు చంద్రమౌళి, కవిత, రామ్మోహన్, ధనలక్ష్మి, రమేష్ రెడ్డి, సంధ్యలు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి, గ్యాస్ సబ్సిడీ పత్రలను అందజేసిన ప్రభుత్వ విప్ బీర్ల



యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్టలోని ప్రభుత్వ విప్ కార్యాలయంలో శుక్రవారం ఆలేరు నియోజకవర్గంలోని తుర్కపల్లి, బొమ్మలరామారం, యాదగిరిగుట్ట, రాజాపేట మండలాలకు సంబంధించిన లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కళ్యాణ లక్ష్మి చెక్కులను, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు అందించే రూ.500లకే గ్యాస్ సబ్సిడీ పత్రాలను పంపిణీ చేశారు. బొమ్మలరామారం మండలంలో 17 చెక్కులను, తుర్కపల్లి మండలంలో 28 చెక్కులను, రాజాపేట మండలంలో 29 చెక్కులను, యాదగిరిగుట్ట మండలంలో 34 చెక్కులను, మొత్తం 108 చెక్కులను అందజేశారు.




# గర్భిణీ స్త్రీలకు కావలసిన ఆహారం తీసుకోవాలిసన జాగ్రత్తలు

మోటకొండూర్ ప్రభాతవార్త:



గర్భిణీ స్త్రీలకు కావలసిన ఆహారం, తీసుకోవలసిన జాగ్రత్తలపై మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం ఆరోగ్య కార్యకర్త విజయరాణితో కలిసి అంగన్వాడీ టీచర్స్ సిద్ధమ్మ, భాగ్యలక్ష్మి, వసంత, గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. తక్కువ ఖర్చుతో పోషకాలతో కూడిన ఆహారం ఎలా తయారు చేయాలో గర్భిణీ స్త్రీలకు వివరించారు. అదేవిధంగా డాక్టర్ల సలహాలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వాతి, ఆశా వర్కర్స్ సంతోష, రేణుక, గర్భిణీ స్త్రీలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో ఖాళీ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి

గుండాల ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు విద్యను బోధించడానికి తెలుగు, ఇంగ్లీష్, కామర్స్ విభాగాల్లో ఖాళీగా ఉన్న స్థానంలో అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ గోరంట్ల రాము తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు బోధించడానికి బీఈడీ టెట్ అర్హతలు కలిగి ఉండాలని, ఇంగ్లీష్ బోధించడానికి బీఈడీ టెట్ ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని, కామర్స్ బోధించడానికి ఎంకాం బీఈడీ అర్హత కలిగి ఉన్నవారు ఈనెల 23లోపు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పాఠశాలలో 9,10 తరగతిలో పాటు ఇంటర్మీడియట్ విద్యార్థులకు విద్యను బోధించాలని అన్నారు.

# నిరుద్యోగ కళాకారులను ప్రభుత్వము ఆదుకోవాలి

## -వరద ముంపు బాధితులకు కళాకారులు విరాళాల సేకరణ

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నిరుద్యోగ కళాకారుల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఖమ్మం వరదలో మునిగిపోయిన ముంపు బాధితులకు అండగా శుక్రవారం భువనగిరి జిల్లాలో ఉద్యమ నిరుద్యోగ కళాకారులు విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కొమ్మనబోయిన మహేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న నిరుద్యోగ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. కళాకారులందరం పాల్గొని వరద బాధితులకు అండగా విరాళాలు సేకరించి ముఖ్యమంత్రి సమక్షంలో సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వానికి మా వంతుగా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బంటు తిరుమలేష్, మార్గం సత్తయ్య యాదవ్, గద్దం మహేష్, పాండాల ప్రవీణ్, కూరెళ్ల మహేష్, సోమ జాన్ రెడ్డి, పిట్టల శ్రీనివాస్, మంటి లింగయ్య, మంద విష్ణు, కందుకూరి అంజయ్య, పోలేపల్లి నరసింహ, కారుపాటి యాదగిరి, బాలమణి తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్యం అవగాహన, మెగా హెల్త్ క్యాంప్ నిర్వహణ

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మున్సిపాల్టీ కార్యాలయంలో మున్సిపల్, లింగగిరి వైద్య సిబ్బంది సంయుక్తంగా శు క్రవారం పారిశుద్ధ్య ం అవగాహన, సిబ్బందికి హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ షేక్ యాకూబ్‌పాషా మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే అంటువ్యాధులు ప్రబలకుండా చూసుకోవచ్చని అన్నారు. ఇటీవల కాలంలో వర్షాల వల్ల అంటు వ్యాధులు వ్యాపిస్తున్నందున ప్రతి ఒక్కరు వర్షపునీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలనా న్నరు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బందికి వివిధ రకాల రక్త పరీక్షలు, వైద్య పరీక్షలు నిర్వహించి డాక్టర్లు మందులు అందించి వారికి ఆరోగ్యం విషయంలో పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి పుష్పలత, వైద్యులు డాక్టర్ కళ్యాణి, డాక్టర్ శ్రీప్రియ, డాక్టర్ అష్రఫ్, సిహెచ్‌వో పద్మ, శానిటరీ



ఇన్‌స్పెక్టర్ ఎం.అశోక్, మున్సిపల్ ఈఈ ఏ.రాజశేఖర్, ఎన్.శ్రీధర్‌రెడ్డి, కె.రంగారావు, ఇతర పురపాలక, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గోమాతకు పూజా కార్యక్రమం

*హుజూర్‌నగర్‌రూరల్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దివ్యక్షేత్రంలో శుక్రవారం గోమాతకు గోపూ జ కార్యక్రమ ం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన మంగళగిరి చలమాచార్యులు దంపతులు, ప్రజాపతి మనోహర్ దంపతులు, మరిశెట్టి ఉపేందర్‌రావు దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపి.లక్ష్మణ్‌రావు, ఆలయ అర్చకులు ముదుంబై హరీష్ కుమా రాచార్యులు, కండె వెంకటేశ్వర్లు, జ్యోతి, ఎరగాని గోపాలం, సైదులు, పుష్పావతి, ఆలయ



సిబ ్బంది గుమ్మిత గోవిందరెడ్డి, యరగాని కిరణ్‌గౌడ్, యరగాని రమేష్,యరగాని ఉపేందర్, అధిక సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.

# రాజాపేట మండల ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

### -ఎంఈఓ జంగిటి కృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమం

*రాజాపేట ప్రభాతవార్త:*

ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఆనవాయితీగా వస్తున్న కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఏడాది ఎంపికైన మండల స్థాయి 11 మంది ఉత్తమ ఉపాధ్యాయులను, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు శిరోమణిలను ఎంఈఓ జంగిటి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. మీనాక్షి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఉత్తమ గురువులకు శాలువ, జ్ఞాపిక, పూలమాలలతో సన్మానం చేసి వారి సేవలను కొనియాడారు. రాజాపేట బాలికల ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు బి.మంజుల, స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ టీచర్ ఏ.మాధవిలత, చల్లూరు ఉన్నత పాఠశాల పిడి కే.వరలక్ష్మి, పాముకుంట ఉన్నత పాఠశాల గణిత స్కూల్ అసిస్టెంట్ టీచర్ డి.గణేష్, రఘునాథపురం ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ సోషల్ టీచర్ కే.సత్యనారాయణ, దూది వెంకటాపురం ఉన్నత పాఠశాల బయోసైన్స్ స్కూల్ అసిస్టెంట్ టీచర్ ఆర్.రవీందర్, రాజాపేట ప్రాథమిక పాఠశాల టీచర్ నమిల శ్రీమతి, సోమవారం ప్రాథమిక పాఠశాల టీచర్ ఏ.అమృత, నేమిల ప్రాథమిక పాఠశాల టీచర్ ఎండి.అబ్దుల్ అఖి, కుర్రారం ప్రాథమిక పాఠశాల టీచర్ ఈ.సౌజన్య, బొందుగుల ప్రాథమిక పాఠశాల టీచర్ కే.రజితలను



సన్మానించారు. ఈ సందర్భంగా వివిధ ఉపాధ్యాయ సంఘాల వారు అబినందన స్వాగత ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. నమిల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నమిల భారత్ కుమార్ గౌడ్ స్వాగత ఉపన్యాసం చేశారు. కార్యక్రమానికి ముందు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఆరంభించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, ఏదో ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## బచ్చల్ గూడాలో పోషణ్ మహా కార్యక్రమం

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామపంచాయతీ పరిధిలోని బచ ్చల గూడాలో శుక్రవారం పోషణ్ మహా కార్యక్రమాన్ని నిం ్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు ప్రాజెక్టు ఐసిడిఎస్ సిడిపిఓ రేఖల స్వరాజ్యం పాల్గొని మాట్లాడుతూ.. గర్భవతులందరూ అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని తీసుక ోవాలన ్నారు. ఆరు నెలలు నిండిన ప్రతి బిడ్డకు అనుబంధ పోషకాహారాన్ని తప్పకుండా అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఇచ్చే బాలామృతము పిల్లలకు తినిపించాలన్నారు. చిన్నారులందరికీ సరియైన సమయంలో వ్యాధినిరోధక టీకాలు వేయించాలన్నారు. ప్రతినెలా అంగన్వాడీ కేంద్రాల్లో ఎత్తు బరువు తీర్చుకోవాలని, బిడ్డ పెరుగుదలను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గమనించాలని అన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీ బిడ్డ కడుపులో ఉన్నప్పుడు సరియైన సమయానికి మంచి పౌష్టికాహారాన్ని తీసుకొని ప్రతి నెల ఆరోగ్య తనిఖీలు చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రాహుల్, ఐసీడీఎస్ సూపర్వైజర్ విజయరాణి, ఏఎన్ఎం పద్మ, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల మండలంలో 21,805 ఓటర్లు

*నేరేడుచర్ల సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలంలో 19 గ్రామ పంచాయితీలు, 168 వార్డులు, 21,805 ఓటర్లు ఉన ్నట్లు ముసాయిదా ఓటర్ల జాబితాలో అధికారులు ప్రకటించారు. మహిళ ఓటర్లు 11,217, పురుష ఓటర్లు 10,588 ఓటర్లు ఉన్నారు. బక్కయ్యగూడెం 598, బోడల్‌దిన్న 522, బూర్గులతండా 651, చిల్లేపల్లి 1555, దాచారం 143 0, దిరి ్శంచర్ల 3261, ఫత్తేపురం 817, జానల్‌దిన్న 389, కల్లూరు 1605, కందులవారిగూడెం 967, లాల్ లక్ష్మీపురం 440, మేడారం 1502, ముకుందాపు రం 1250, పెంచికల్‌దిన్న 2499, పులగంబండతండా 742, రోళ్లవారిగూడెం 560, సోమవారం 2075, వైకుంఠపురం 650, ఎల్లారం 292 ఓటర్లు ఉన్నట్లు అధికారులు ముసాయిదా ఓటర్ జాబితాలో ప్రకటించారు. ఏమైనా అభ్యంతరాలు, సలహాలు, సూచనలు ఉన్నట్లయితే ఆయా గ్రామాల కార్యదర్శులకు, మండల పరిషత్ కార్యాలయంలో తెలపాలని సూచించారు.




# హుజూర్ నగర్ వార్త

## పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయానికి రూ.10 వేల విరాళం

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలోని లింగగిరి రోడ్డులో ఉన్న పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాల సందర్భంగా రూ.10 వేలను కీత వారిగూడెంకు చెందిన నరేష్ హేమలత దంపతులు శుక్రవారం అధ్యక్షులు తాళ్లూరి హనుమాచారికు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్య త్‌లో దేవాలయ అభివృద్ధికి మరింత సహాయ సహకారాలు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చేపూరి నర్సింహాచారి, పెద్దోజు సూర్యనారాయణచారి, రామోజు నరేష్, బంగారు బ్రహ్మాచారి, శ్రీపాది రంగయ ్య, నెమ్మోజు రవి, వీరాచారి, నవీన్‌చారి తదితరులు పాల్గొన్నారు.

## మండలస్థాయి క్రీడల్లో ప్రతిభ, సీనియర్ జట్టుకు ఎంపిక

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీల్లో పాల్గొని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు డివిజన్ స్థాయి క్రీడా



పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ నబి, ఫిజికల్ డైరెక్టర్ జనార్దన్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. పాఠశాలకు చెందిన నందిని, భార్గవి, అనూష, అషిన్, సీనియర్‌కబడ్డీ అండర్ 17 డివిజన్ జట్టుకు ఎంపికయ్యారని అలాగే సీనియర్ ఖోఖో పోటీలకు మహేశ్వరి, రక్షితలు, జూనియర్ కబడ్డీ అండర్ 14 డివిజన్ పోటీలకు ఎంపిక చేసిన జట్టుకు ప్రవళిక, జూనియర్ ఖోఖోకు కోటేశ్వరిలు ఎంపికయ్యారని అలాగే మండలస్థాయి పోటీల్లో కబడ్డీ సీనియర్ బాలికల విభాగంలో ప్రథమ బహుమతి సాధించినట్లు తెలిపారు. డివిజన్ స్థాయి సీనియర్ కబడ్డీ జట్టు 8 మంది విద్యార్థినిలు పాఠశాల నుంచి ఎంపిక కావడం సంతోషకరమని తెలిపారు. ఈ సందర్భంగా విద్యారు ్ధలను పాఠశాలలో అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో జయప్రదం, జానీబేగం, జీవన, కరుణ, బాల, సాయిలక్ష్మి విద్యార్థినిలు పాల్గొన్నారు.

## అమ్మ పేరుతో నాటిన మొక్కలు

*నేరేడుచర్ల సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*

స్వచ్ఛత హై సేవ 2024 కార్యక్రమంలో భాగంగా శు క్రవారం నేరేడుచర్లలోని ఫ్రీడమ్ పార్క్‌లో ఒక మొక్క అమ్మ పేరు మీద మొక్క నినాదంతో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ ఎడవెల్లి అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక ్కరు అమ్మ పేరుతోమొక్కలు నాటి సంరక్షించాలని, పర్యావరణ పరిరక్షణతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, వార్డు అధికారులు ఆర్‌పిలు, స్థానికులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎస్‌జిఎఫ్ మండలస్థాయి సెలక్షన్స్

*తిరుమలగిరి 20 ప్రభాతవార్త*

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల సెలక్షన్ శుక్రవారం క్రీడలను మున్సిపాలిటీ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక పటుత్వానికి దోహదపడతాయని ప్రతి విద్యార్థి క్రీడలు ఆడాలని ఈ ఆటలను చూస్తుంటే తాను బాల్యంలో ఆడిన ఆటలు గుర్తుకొస్తున్నాయని చెప్పారు. క్రీడాకారులకు తాను ఎప్పుడు కూడా ప్రోత్సాహకంగా ఉంటానని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా నైపుణ్యత సాధించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శాంతయ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు దామెర శ్రీను, వార్డు కౌన్సిలర్



చిర్రబోయిన హనుమంతు, తహసీల్దార్ హరిప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ జాన్ మహమ్మద్, ఎస్ఐ సురేష్, వివిధ పాఠశాల పిడిలు, పిఈటిలు పాల్గొన్నారు.

# బాలింత మృతి వైద్యుల నిర్లక్ష్యమే కారణమనికుటుంబ సభ్యుల ధర్నా

## పెద్ద మనుషుల జోక్యంతో రాజీ

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*



వైద్యుల నిర్లక్ష్యం కారణంతోనే తన భర్తతో పాటు బంధువులు కుటుంబ సభ్యులు ఓ ప్రైవేట్ అసుపత్రి ఎదుట ధర్నాచేసిన ఘటన శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని చర్చిరోడ్డులో చోటు చేసుకుంది. స్థానికులు, బాధిత కుటుంబ సభ్యులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. మిర్యాలగూడ మండలం వాటర్‌ట్యాంక్‌తండాకు చెందిన ధనావత్ రాజేష్ భార్యమౌనిక గర్భం దాల్చిన నాటి నుంచి పట్టణంలోని ఓ ప్రైవేట్ అసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఈ క్రమంలో ఈనెల 14న అసుపత్రిలోటెస్టులు చేసిన అనంతరం అడ్మిట్ అయినట్లు చెప్పారు. ఇదే క్రమంలో ఈనెల 15న సాయంత్రం అపరేషన్ చేయగా సదరు మౌనికబాబుకు జన్మనిచ్చిందని తెలిపారు. బిపి పెరుగుతూ చివరకు ఫిట్స్ వచ్చాయని..మరో ప్రైవేట్ హాస్పిటల్‌కు వెళ్తామన్న అడ్మిట్ చేసుకున్న ప్రైవేట్ అసుపత్రి వర్గాలు సహకరించక తన భార్య చనిపోయిందని భర్త రాజేష్ అరోపించారు. న్యాయం చేస్తామని పెద్ద మనుషుల జోక్యంతోధర్నా విరమించినట్లు స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రామచంద్రునాయక్, ధనావత్ సైదానాయక్, మాజీ ఎంపిటిసిలుఇస్లావత్ సుజాతబాలునాయక్, వెంటేశ్వర్లునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన మహమూద్‌ఖాన్

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్‌ని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమూద్‌ఖాన్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహమూద్‌ఖాన్ మాట్లాడుతూ .. గతంలో కేటాయించిన కుట్టుమిషన్‌లను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఇప్పటికే పంపిణీ చేయడం జరిగిందని, మన జిల్లాలో ఆలస్యం అయిందని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ అర్హులను గుర్తించి అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు కరీంపాషా, ఎం.డీ.అక్బర్, చుంచుపల్లి మండల మైనార్టీ అధ్యక్షుడు గోరే బాబు, భద్రాచలం పట్టణ మైనార్టీ అధ్యక్షుడు షేక్ అలీమ్, బూర్గంపహాడ్ మండల యూత్ నాయకులు అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత గంజాయి పట్టివేత

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

ఖమ్మం డీసీ జనార్ధన్‌రెడ్డి, ఏసీ గణేష్ ఆదేశాల మేరకు కూనవరం రోడ్డులోని ఆర్టీఏ చెక్‌పోస్టు వద్ద ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం వాహన తనిఖీలలో ఒరిస్సా నుంచి రాజస్థాన్‌కు కారులో ముఖేష్ మిర్ధ, గుజ్జర్ శ్రీరామ అను వ్యక్తులు 45.170 కేజీల ఎండు గంజాయిని తరలిస్తుండగా పట్టుకోవడం జరిగింది. వీరి వద్ద నుంచి రెండు సెల్‌ఫోన్‌లు, కారును స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.11.30లక్షలు ఉంటుందని అంచనా వేశారు. పాల్గొన్నారు.

## విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క జార్జిరెడ్డి -పీడీఎస్‌యూ

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



భారత విద్యార్థి ఉద్యమాలకు పీడీఎస్‌యూ దిక్సూచిలా నిలిచిందని, 50 యేళ్లలో విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ విద్యార్థుల హక్కుల కోసం శాస్త్రీయ విద్యాసాధన, సమసమాజ స్థాపనే ధ్యేయంగా పీడీఎస్‌యూ పోరాడిందని పీడీఎస్‌యూ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మునిగెలా శివప్రశాంత్ తెలిపారు. శుక్రవారం భద్రాచలం డిగ్రీ కళాశాలలో పీడీఎస్‌యూ 50 వసంతాల స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని పోస్టర్ ఆవిష్కరణ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మునిగేలా శివప్రశాంత్ మాట్లాడుతూ . నక్సల్బరీ, శ్రీకాకుళం, గోదావరి లోయ ప్రతి ఘటన పోరాటాల ప్రేరణతో, కత్తుల వంతెనపై నెత్తిటి కవాతు చేసిన పీడీఎస్‌యూ 50 యేండ్ల ఉద్యమ ప్రస్థానంలో ఎందరో విద్యార్థి రత్నాలైన జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్‌ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలా శంకర్, రంగవల్లి చేరాలు, రమణయ్య, సాంబయ్యలు, తమ వేడి నెత్తురును దార పోశారని గుర్తు చేశారు. పీడీఎస్‌యూ ఆవిర్భావం నాటి నుంచి అధిక ధరలు, అధిక ఫీజులకు వ్యతిరేకంగా, ఆశ్రిత పక్షపాతం అవినీతికి వ్యతిరేకంగా, కుల వివక్షత, మతోన్మాదానికి వ్యతిరేకంగా మహిళలపై దాడులు, సంక్షేమ హాస్టల్స్ సమస్యలపై పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్మెంట్‌కై, యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై, పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్మెంట్‌కై, యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేపట్టిందని తెలిపారు. ఈ క్రమంలో 50 యేళ్ళ తరువాత కూడా భవిష్యత్తు తరాలకు మరింత ఉత్తేజాన్ని కలిగిస్తూ పీడీఎస్‌యూ పోరాటాలను కొనసాగిస్తుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సంఘటితంగా ఉద్యమించాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ పట్టణ నాయకులు ఆలం సంజు, కేసరి సాయి, ప్రవీణ్, ఇర్పా బాలు, భవాని, శ్రీహజ, వైష్ణవి, నవ్య, శైలజ, పాల్గొన్నారు.




## కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్న ఆర్‌డిఓ

### సమయపాలన పాటించకపోతే కఠిన చర్యలు తప్పవు : ఆర్‌డిఓ

*నాగారం 20 ప్రభాతవార్త*



సమయపాలన పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని ఆర్‌డిఓ వేణుమాధవరావు అన్నారు. శుక్రవారం నాగారం మండల పరిధిలోని తహసీల్దార్ కార్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికై రికార్డులను సకాలంలో అందజేయాలని అన్నారు. భూ సమస్యల పరిష్కారంలో పారదర్శకతను పాటించాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ బ్రహ్మయ్య, డిప్యూటీ తహసీల్దార్ షాహిని బేగం, ఆర్‌ఐలు నాగరాజు, అల్లావుద్దీన్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మాదక ద్రవ్యాలకు బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

*నాగారం 20 ప్రభాతవార్త*



విద్యార్థులు మాదక ద్రవ్యాలకు బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని నాగారం ఎస్ఐ ఐలయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వర్ధమానుకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే ప్రమాదాల గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు యువకులు గ్రామాలలో గంజాయి నిర్మూలనకు తమ వంతు కృషి చేయాలని అన్నారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు కనిపించినప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఆయన వెంట కానిస్టేబుల్ ఎల్లయ్య, ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## జానల్‌దిన్నలో భక్తి శ్రద్ధలతో ముత్యాలమ్మ పండుగ

*నేరేడుచర్ల సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం జానల్‌దిన్న గ్రామంలో శుక్రవారం అత్యంత భక్తి శ్రద్ధలతో సాంప్రదాయసిద్ధంగా ముత్యాలమ్మ పండుగ జరుపుకున్నారు. గ్రామస్థులంతా ఐక మత్యంతో కలిసి ముత్యాలమ్మను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామం అంతా పాడిపంటలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ముత్యాలమ్మ దీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గుండెబోయిన లింగరాజు,తక్కెళ్ల నాగార్జున, గ్రామస్థులు పాల్గొన్నారు.




# అన్నదాతకు మాఫీ కాని రుణం

## -అధికారుల చుట్టూ

## తిరుగుతున్న పట్టించుకోని వైనం

నల్లబెల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త





రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో కొంత మంది రైతులు ఈ రుణమాఫీకి అర్హులైనప్పటికి వ్యవసాయ అధికారులు, బ్యాంకు అధికారుల నిర్లక్ష్యమా.? లేక పత్రాలలలో తప్పిదమా తెలియదు. దీంతో అర్హులైన రైతుకు రుణమాఫీ పథకం అందని ద్రాక్ష పండుల మారిన సంఘటన మండలంలోని రామతీర్థం గ్రామంలో చోటుచేసుకుంది. బాధిత రైతు కథనం ప్రకారం మండలంలోని రామతీర్థం గ్రామానికి చెందిన గుర్రపు శ్రీనివాస్ నర్సంపేట పట్టణంలోని ఎస్‌బిఐ బ్యాంకులో వ్యవసాయ పంట రుణం తీసుకున్నాడు ఈ నేపథ్యంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఏక కాలంలో రైతులకు పంట రుణం సుమారు రెండు లక్షల వరకు మాఫీ చేసే పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేసింది. ఈ బాధిత రైతు సంబంధిత బ్యాంకులోని వ్యవసాయ రుణం రూపాయలు 170354 రూపాయలు ఉన్నప్పటికి రుణమాఫీకి అర్హత ఉన్న తనకు రుణమాఫీ కాకపోవడం బాదాకరమని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కారం కోసం బాధిత అన్నదాత అటు బ్యాంకు చుట్టు ఇటు వ్యవసాయ అధికారి కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలాతిరినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. మరోపక్క అటు బ్యాంకు అధికారి ఇటు వ్యవసాయ అధికారి మీ ఆధార్ కార్డులో తప్పిదం ఉంది మీరు సరిచేసుకొని రండి అని దాటవేసే ప్రయత్నం చేశారే తప్పా తమ సమస్యను పరిష్కరించడం లేదని అన్నదాత ఆవేదన వ్యక్తం చేశాడు. తమ పేరుతో ఆధార్‌కార్డు సరిగ్గా ఉండటంతో పాటు నెంబర్ సైతం సరిగ్గా ఉన్నప్పటికి ఏదో ఒక్క సాకుతో తనను ఇటు బ్యాంకు అధికారులు, అటు వ్యవసాయ అధికారులు కార్యాలయాల చుట్టు తిప్పుకుంటున్నారే తప్పా సమస్య పరిష్కారం చేయకుండా ప్రభుత్వం అందించిన రుణమాఫీ పథకాన్ని అందని ద్రాక్ష పండులాగా చేస్తున్నాడని బాధిత రైతు వాపోయాడు. ఇప్పటికైనా సంబంధిత వ్యవసాయ, బ్యాంకు అధికారులు ఈ రైతు సమస్యను పరిష్కరించి రుణమాఫీ అందేలా చూడాలని కోరారు.

# తల్లులు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి

నర్సంపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



నర్సంపేట సెంటర్లో పోషణ మాసం పోషకాహార వారోత్సవాలో భాగంగా శుక్రవారం తల్లులకు మీటింగ్ నిర్వహించారు. తల్లులక పోషక విలువలు గురించి ఎలాంటి ఆహారం తీసుకోవాలి ఇంటి ఆవరణలో దొరికే కూరగాయాలు ఆకుకూరల్లో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయి అని సూపర్వైజర్ రమాదేవి వివరించారు. డాక్టర్ నాగమణి తల్లులకు బాలమృతం ఎలా తినిపించాలి తినిపించడం వలన కలిగే లాభాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శిరీష, డి.రాధా, డి.పద్మ, పి.సునీత, జై కొమురమ్మ, ఏఎన్ఎం సునీత, ఆశాలు సరిత, విజయ, మంజుల, ఆయా ఎం.చంద్రకళ, గర్భిణీలు బాలింతలు బాలమృతం పిల్లల తల్లులు ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓజోన్ దినోత్సవం

## -బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం

నర్సంపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) నర్సంపేట రసాయన శాస్త్ర విభాగం ఓజోన్ దినోత్సవం 16 సెప్టెంబర్ 2024ను పురస్కరించుకొని నిర్వహించిన క్విజ్,వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ మల్లం నవీన్ ద్వారా బహుమతి ప్రధానోత్సం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఓజోన్ దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను అతి ఏ విధంగా మానవాళికి సూర్యరశ్మి నుండి వెలువడే యువి(అతినీలలోహిత) కిరణాల నుండి ఎలా రక్షిస్తుందో 16/09 ఓజన్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. బైరి సత్యనారాయణ విద్యార్థులు ఓజోన్ పరిరక్షణ అంశాల పట్ల అవగాహన కలిగి ఉండి తదానుగుణంగా నడుచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కర్త డా.కందాల సత్యనారాయణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ ఎస్.కమలాకర్, స్టాఫ్ సెక్రెటరీ డా.యమ్.సోమయ్య, అధ్యాపకులు మయ్ కె రహీం ఉద్దీన్, డా.యమ్.రాంబాబు, డా.డి.సంధ్య, డా.బి.గాయత్రి, ఎస్.రజిత, డా.వి.పూర్ణచందర్, వీరన్నా, గణేష్, రమేష్, గ్లోరీ, మాధవి, నిజాం, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# చట్ట సభల్లో బీసీల రిజర్వేషన్లను పెంచాలి

## - సోల్తి సారయ్యగౌడ్

నర్సంపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేలషన్లు పెంచాలని మూడు సంవత్సరాల ఫీజు బకాయిలు చెల్లించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఇంచార్జి సోల్తి సారయ్యగౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కృష్ణవేణికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సారయ్యగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నప్పటికి కుల గణన చేయలేదని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం బీసీ రిజర్వేషన్లను 22 నుంచి 42 శాతానికి పెంచాలని మూడు సంవత్సరాల ఫీజు బకాయిలు రూ.4500 కోట్లు వెంటనే విడుదల చేయాలన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దేశ వ్యాప్తంగా జరిగిన బహిరంగ సభల్లో కుల గణన జరుపుతామని, విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు పెంచుతూ బీసీల సంక్షేమానికి బడ్జెట్ కేటాయిస్తామని దేశ ప్రజల అభిమానం చురగొంటుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఇప్పటి వరకు ఎలాంటి కార్యచరణ చేపట్టలేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నీలారపు నరేందర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సాంబరాజు మల్లేషం, బీసీ ఐక్యవేదిక నాయకుడు వెంకట్, సురేష్, బొనగాని రవీందర్, ఉప్పల రాజేష్, శ్రీధర్, శ్రీనివాస్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహార లోపంతో ఉన్న పిల్లలను గుర్తించాలి

చెన్నారావుపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



పౌష్టికాహార లోపంతో ఉన్న పిల్లలను సకాలంలో గుర్తించడం ద్వారా వారు శారీరకంగా మానసికంగా ఎదిగేటట్లు చూడవచ్చని సిడిపివో మధురిమ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందికి అంగన్వాడీ ఉపాధ్యాయులకు ఆశా కార్యకర్తలకు కన్వర్జెన్సీ సమావేశంలో వారు మాట్లాడుతూ ఐసీడీఎస్, వైద్య ఆరోగ్య శాఖల సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ సరోజ మాట్లాడుతూ 0-5 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలు తక్కువ బరువుతో పాటు మానసిక శారీరక ఎదుగదల సరిగ్గా లేని వారిని గుర్తించి వారికి పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఎంపిడివో శ్రీవాణి మాట్లాడుతూ పిల్లలకు మిల్లెట్స్‌తో తయారు చేసిన ఆహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపివో శ్రీదేవి, హేమలత, సీహెచ్‌వో భద్రయ్య, ఎంపీవో శ్రీధర్, హెల్త్ సూపర్‌వైజర్లు ప్రేమలత, సువార్త, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు రాధ, పారిజాతం, వైద్య సిబ్బంది అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన పిసిసి సభ్యులు రంజిత్‌రెడ్డి

నెక్కొండ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

మండలంలోని దీక్షకుంట్ల గ్రామానికి చెందిన మేర్గు శివ సొంతంగా వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకున్నారు. వాటర్ ప్లాంట్‌ను పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి ప్రారంభించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, చల్ల పాపిరెడ్డి, మేర్గు విజయ్, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్‌రెడ్డి, దీక్షకుంట్ల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మేర్గు కుమారస్వామి, నాయకులు పులి నవీన్, రాంబాబు, మడుగూరి రమేషన, బుడిమె రాజు, ఎల్‌ఐసి ఏజెంట్ పులి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందించాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందించే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి మండల నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, మండలంలోని మల్లంపల్లి హైస్కూల్‌లో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పాఠశాలకు విద్యార్థులు వచ్చే విధంగా చేయాలన్నారు. విద్యార్థుల నైపుణ్యం పెంపొందించే విధంగా పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జ్యోతిలక్ష్మి ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు రావుల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నర్సంపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

నేడు పట్టణ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉండనున్నట్లు ట్రాన్కో ఏఈ ఆర్ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 11 గంటల నిమిషాల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనున్నట్లు విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని ఆయన పేర్కొన్నారు.

# బాలుర హై స్కూల్‌లో స్వచ్ఛతహీ సేవా

**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతహీ సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమీషనర్ కె. నాగరాజు ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ చౌరస్తా నుండి ర్యాలీ రన్ స్వచ్ఛత ప్రతిజ్ఞ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యక్తిగత పరిశుభ్రత సింగిల్ యూజ్ వాడకం పై నిషేధం పరిసరాల పరిశుభ్రత తడిచెత్త పొడిచెత్త తదితర విషయాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వెస్ట్ ఆర్ట్‌పై చేసిన కళా ప్రదర్శనను వారు తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి, మున్సిపల్ మేనేజర్ డి. ప్రశాంత్‌కుమార్, మున్సిపల్ సిబ్బంది, నాయకులు మహేషుని మల్లేశం, కొత్తూరి నరేష్, పెరుమాండ్ల గంగయ్య, ఇప్పనపల్లి సాంబయ్య, దండె క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య మాటల వివాదం

## -చర్చనీయాంశంగా పార్టీ కార్యాలయం

## -కోర్టు ఆదేశాలతో బీఆర్ఎస్‌లో టెన్షన్

ప్రభాతవార్త - నల్లగొండ:

కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీల మధ్య మాటల వివాదం కొనసాగుతుంది. తెలంగాణ హైకోర్టు పార్టీ కార్యాలయాన్ని కూల్చి వేయాలని ఆదేశించడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త టెన్షన్ మొదలయ్యింది. ధర్మాసనం 15 రోజుల్లో నల్లగొండ పార్టీ ఆఫీసును కూల్చేయాలని ఆదేశించింది. బీఆర్ఎస్ పిటిషన్ కొట్టివేస్తూ ఉన్నత న్యాయస్థానం ఆదేశాలిచ్చింది. నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్మించిన బీఆర్ఎస్ ఆఫీసును కూల్చివేసే దిశగా మున్సిపల్ అధికారులు అడుగులు వేస్తున్నారు. ఇంతలోనే బీఆర్ఎస్ పార్టీ నేతలు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు బుధవారం విచారణ జరిగింది. ఇరువైపు వాదనలు విన్న ధర్మాసనం బీఆర్ఎస్ పార్టీ ఆఫీసును 15రోజుల్లో కూల్చి వేయాలని ఆదేశించింది. కొద్ది రోజులుగా బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ వ్యవహారం చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే.

కొంతకాలంగా వివాదం..!

నల్లగొండ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య కొత్త వివాదం నడుస్తుంది. నల్లగొండ టౌన్‌లో అత్యంత విలువైన ప్రాంతంగా పేరుపడ్డ హైదరాబాద్ రోడ్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని నిర్మించడమే ఈ వివాదానికి ప్రధాన కారణమైంది. ఆగ్రోస్ ఇండస్ట్రీస్‌కు చెందిన విలువైన భూమిలో ఎకరా స్థలాన్ని బీఆర్ఎస్ 99ఏళ్లకు లీజుకు తీసుకుంది. అది కూడా గజానికి కేవలం రూ.100మాత్రమే ఏడాదికి చెల్లించేలా అతి తక్కువ అమౌంట్‌కు నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం, జిల్లా బీఆర్ఎస్ జిల్లా శాఖకు లీజు ఇచ్చింది. బీఆర్ఎస్ ఎలాంటి మున్సిపల్ అనుమతులు లేకుండా భవనాన్ని నిర్మించిదని వివాదం జరుగుతుంది. ఆగ్రోస్ నుంచి లీజుకు తీసుకున్న ఎకరా స్థలం కంటే ఎక్కువ స్థలాన్ని బీఆర్ఎస్ వినియోగించుకుంటుందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ముఖ్యమైన ప్రాంతంలో విలువైన భూమిని ప్రభుత్వ ప్రజా ఉపయోగ కార్యక్రమాలకు ఉపయోగిస్తామని జిల్లా మంత్రి, నల్లగొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆరోపిస్తున్నారు. మార్కెట్ రేటు ప్రకారం బీఆర్ఎస్ ఆఫీసు నిర్మించిన స్థలం విలువ రూ.2కోట్ల పైమాటే. స్థానిక మున్సిపాలిటీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన ఆఫీసును కూల్చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జిల్లా కలెక్టర్‌కు, మున్సిపల్ అధికారులకు బహిరంగంగానే పేర్కొనడం ఇరు పార్టీల మధ్య వేడి పుట్టించింది. మరోవైపు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌కు మున్సిపల్ అధికారులు ఫైనల్ నోటీసులు కూడా ఇచ్చేశారు. జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఏకపక్షంగా విలువైన భూమిని లీజు కింద తీసుకుందన్న ఆరోపణలు మొదటి నుంచి ఉన్నాయి. వాస్తవానికి నల్లగొండ టౌన్‌లో టీడీపీ, బీజేపీ, సీపీఐ, సీపీఎంలకు సొంత ఆఫీసు భవనాలు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీకి స్థానిక ప్రకాశం బజారులో పాత బస్టాండు సమీపంలో భూమి ఉన్నా పార్టీ కార్యాలయ నిర్మాణం అరొకర పనుల తరువాత నిలిచిపోయింది. అయితే బీఆర్ఎస్ మొదటి నుంచి తన పార్టీ కార్యాలయాన్ని అద్దె భవనంలోనే కొనసాగించింది. 2014లో రాష్ట్ర ఆవిర్భావం తరువాత ఏర్పడిన తొలి ప్రభుత్వం హాయంలో పార్టీ కార్యాలయాలకు భూముల కేటాయింపు జరగలేదు. 2018లో రెండోసారి ప్రభుత్వం ఏర్పాటయ్యాక రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలకు భూముల కేటాయింపు, భూమి పూజలు, భవన నిర్మాణ పనులు పూర్తయ్యాయి. 2023లో మూడో సారి తెలంగాణ రాష్ట్రానికి జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ చేతి నుంచి కాంగ్రెస్ అధికారం చేజిక్కించుకుంది. నల్లగొండ జిల్లా కేంద్రంలో ఆగ్రోస్ సంస్థకు ఉన్న విలువైన భూమిలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలోఒక పెట్రోల్ బంక్ ఏర్పాటు చేశారు. మిగిలిన భూమిలో బీఆర్ఎస్‌కు ఎకరం స్థలాన్ని 99ఏళ్లకు అతి తక్కువ లీజు అమౌంట్‌కు ఇవ్వడంపై మొదట్లోనే విమర్శలు, వ్యతిరేకత వచ్చింది. అయితే అప్పుడు బీఆర్ఎస్ అధికారంలో ఉండడం, జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యేతో పాటు, నల్లగొండ మున్సిపాలిటీ కూడా బీఆర్ఎస్ చేతిలోనే ఉండటంతో భూ కేటాయింపులు తేలిగ్గా జరిగిపోయాయి. నల్లగొండ ఎమ్మెల్యేగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విజయం సాధించడం, ఇప్పుడు రాష్ట్ర క్యాబినెట్‌లో ఆర్అండ్‌బి మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తుండటం, నల్లగొండ మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం నెగ్గి, కాంగ్రెస్ చేతిలోకి మున్సిపాలిటీ వెళ్లిపోవడం వంటి పరిణామాలు జరిగాయి. దీంతో విలువైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకునేందుకు నల్లగొండ మున్సిపాలిటీ సిద్ధమైంది. దీనికి మంత్రి కోమటిరెడ్డి ఆదేశాలు కూడా తోడు కావడంతో విషయం కాస్తా కోర్టు వరకు చేరింది. మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకుండా ఆపే విధంగా బీఆర్ఎస్ నేతలు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై బుధవారం విచారించిన కోర్టు ఇక్కడ ఆఫీసు కట్టకముందే అనుమతి తీసుకోవాలి కదా అని ప్రశ్నించింది. ఆఫీసు కట్టిన తరువాత ఎలా అనుమతి తీసుకుంటారని వ్యాఖ్యానించింది. పార్టీ ఆఫీసు నిర్మాణం చట్ట ఉల్లంఘనే అవుతుందని చెప్పిన న్యాయస్థానం 15రోజుల్లో కూల్చి వేయాలని ఆదేశాలు జారీ చేసింది.



## స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా బిజెపి సభ్యత్వ నమోదు : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎవిఎన్.రెడ్డి

చౌటుప్పల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

రానున్న స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎవిఎన్.రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కాటెపల్లి జనార్ధన్‌రెడ్డిలు అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లక్కారంలోని బూత్ నెం. 54,55లో శుక్రవారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వారు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యత్వ నమోదును ఒక పండుగలా జరుపుకోవాలని, రాష్ట్రంలో పది నెలల కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందన్నారు. దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ సభ్యత్వ నమోదును ముమ్మరంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నల్లగొండ జిల్లా అధ్యక్షులు గానం వర్షిత్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ భిక్షం, రామనగోని శంకర్, దర్శనం వేణు, బత్తుల జంగయ్య, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, ఆలె చిరంజీవి, ఊడుగు వెంకటేశం, అశోక్, లింగస్వామి, భిక్షమాచారి, ఉప్పు ఆంజనేయులు, ఉబ్బు బుచ్చయ్య, ఆకుల శ్రీనివాస్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, వేణు, అశోక్, కట్ట కృష్ణ, శ్రీనివాస్, శేకర్, రాధారపు సత్తయ్య, రవి, భాస్కర్, వెంకటేశం, శ్రీనివాస్, వెంకటొరెడ్డి, సత్తయ్య, బీరప్ప, మల ఏలశం, రాజు, అనిల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.



## మున్సిపాల్ కమీషనర్‌కు వినతి పత్రం

హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 20:

హాలియా మున్సిపాలిటీలో కౌన్సిల్ కానీ సభ్యులు అధికారం చలాయిస్తున్నారని 3వ వార్డు కౌన్సిలర్ అన్నెపాక శ్రీనివాస్ శుక్రవారం



హాలియా మున్సిపాలిటీ కమీషనర్‌కు వినతి పత్రం అందజేశారు. 2019 మున్సిపాలిటీ చట్టం 59 ప్రకారం కౌన్సిల్ సభ్యులు మాత్రమే పరిపాలన చేయాలి కానీ , అలా కాకుండా నిత్యం ప్రతి రోజు హాలియా మున్సిపాలిటీలో వారి తరుపున వారి సలహాదారులు పెత్తనం చేస్తున్నారని, అధికార కార్యక్రమాలలో, పరిపాలన విభాగంలో కౌన్సిలర్లకు ఎలాంటి గౌరవం లేదని వినతి పత్రంలో పేర్కొన్నారు.

## 87 కేసుల్లో తీర్పు

### - రూ.లక్ష 88 వేల 200 జరిమానా

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ జూనియర్ సివిల్ కోర్టులో 87 కేసుల్లో నిందితులు నేరం అంగీకరించడంతో వారికి రూ.లక్ష 88వేల 200 జరిమానా విధిస్తూ శుక్రవారం జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ తీర్పులు ఇచ్చారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసుల్లో 74 మందికి, అలాగే 13 కేసుల్లో నేరాలకు పాల్పడిన నిందితులకు ఈ విధంగా రూ.లక్ష 88 వేల 200 జరిమానా విధించారు. ఈ మొత్తాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని తీర్పులో న్యాయమూర్తి పేర్కొన్నారు.

## భగవాన్ కుటుంబానికి 2లక్షల ఆర్థిక సహాయం : ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణం ఇందిరమ్మకాలనీ 6వ వార్డులో ఇటీవల పెట్రోల్



పోసుకొని అనివార్య కారణాల వల్ల మృతి చెందినతేజావత్ భగవాన్ కుటుంబానికి శుక్రవారం పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి తన సొంత డబ్బులు రూ.2లక్షలు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, రాష్ట్ర నాయకులు స్కైలాబ్‌నాయక్, కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్, వార్డు ఇంచార్జి వెంకటకృష్ణ, నాయకులు నాగునాయక్, అంజి, శ్రీనివాస్‌రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం వల్ల 4,838 ఎకరాల పంట నష్టం

### - ఏడిఏ రవినాయక్

హుజూర్‌నగర్‌రూరల్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 20 రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు 7 మండలాల్లో 4,838 ఎకరాల్లో పంట నష్టం సహాయ వ్యవసాయ సంచాలకులురవినాయక్ శుక్రవారం తెలిపారు. చింతలపాలెం మండలంలో 1389 ఎకరాలు, గరిడేపల్లి మండలంలో 259 ఎకరాలు, మఠంపల్లి మండలంలో 1360 ఎకరాలు, మేళ్లచెరువు మండలంలో 725 ఎకరాలు, నేరేడుచర్ల మండలంలో 120 ఎకరాలు, పాలకీడు మండలంలో 201 ఎకరాలు, హుజూర్‌నగర్ మండలంలో 784 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, పంట నష్టం వివరాలను ప్రభుత్వంకు నివేదించినట్లు తెలిపారు.